దోపిడి విధానం మానవుని, మరో మానవుడు దోచుకొనే పద్ధతులలో ఆఖరు రూపమైన పెట్టుబడిదారీ విధానం అమలులోకి వచ్చింది.

ఈ పెట్టుబడిదారీ విధానం క్రింద సమాజం రెండు శత్రు పక్షాల క్రింద చీలిపోతుంది. అదే పెట్టుబడిదారీ వర్గం, కార్మిక వర్గం. ప్రధాన ఉత్పత్తి సాధనాలన్నీ (భూమి, యంత్రాగారాలు, గనులు, బ్యాంకులు, రైల్వేలు) పెట్టుబడిదారీ వర్గానికి చెందుతాయి. ఉత్పత్తి చేయాలంటే కార్మికవర్గానికి ఈ ఉత్పత్తి సాధనాలేవీ ఉండవు. ఈ శ్రామిక వర్గానికి అమ్ముకొనుటకు శ్రమశక్తి (శ్రమించేశక్తి) అనగా మరేమీ సొంత ఆస్తి అనేది ఉండదు. శ్రమశక్తి కార్మికుల సొత్తు. కార్మికుడు శ్రమశక్తిని అమ్ముకోడానికి స్వేచ్ఛను కల్గి వుంటాడు.

పెట్టుబడిదారుడు కార్మికుని శ్రమ శక్తిని దానికయ్యే విలువకు కొన్నంతనే (పెట్టుబడిదారుడు కార్మికుని శ్రమశక్తిని సరుకుల ఉత్పత్తికిగాను కొంటాడు) మిగతా కొనుగోలువారులందరిలాగే అతను కొన్న సరుకును అనుభవించడానికి, లేదా ఉపయోగించడానికి హక్కును కల్గివుంటాడు. యంత్రంచేత అతడు పనిచేయించుకొని దానిని ఉపయోగించుకొన్నట్టే, మనిషిచేతకూడ పని చేయించుకొని అతని శ్రమశక్తిని ఉపయోగించుకొంటాడు, అనుభవిస్తాడు. కార్మికుని శ్రమశక్తిని పెట్టుబడిదారుడు రోజుకి ఒకసారి లేదా నెలకు ఒకసారి దాని విలువనిచ్చి కొనుక్కోవటం వల్ల రోజంతా, లేదా నెలంతా దానిని ఉపయోగించుకొనే హక్కును సంపాదిస్తున్నాడు. ఈ విధంగా పెట్టుబడిదారీ విధానంలో శ్రమశక్తి కూడా ఒక సరుకుగా తయారవుతుంది.

## 15. "శ్రమశక్తి" అనే సరుకు యొక్క విలువ ఎలా నిర్ధారణ అవుతుంది?

కార్మికుని శ్రమశక్తి సృష్టించడానికి, వృద్ధిపరచడానికి, నిర్వహించడానికి, నిలబెట్టి ఉంచడానికి అవసరమయ్యే వస్తువుల విలువను బట్టి "శ్రమశక్తి" అనే సరుకు యొక్క విలువ నిర్ధారణ అవుతుంది.

ఈ విషయాన్ని వివరంగా చెప్పాలంటే ఈ విధంగా చెప్పవచ్చు:

మానవుని శ్రమశక్తి అతడొక వ్యక్తిగా జీవించడంలో వుంటుంది. ప్రతి మనిషి పెరుగుతూ, తన జీవితాన్ని నిలబెట్టుకోవాలంటే అతనికి కొన్ని జీవితావసర



# రాజకీయ అర్థశాస్త్రం
## (అధ్యయన తరగతుల సిలబస్)

# ప్రశ్నలు

1. సరుకు యొక్క రెండు లక్షణాలు ఏమిటి ?
2. సరుకు విలువ (మారకం విలువ) దేన్నిబట్టి నిర్ధారణమవుతుంది ?
3. "సామాజికంగా అవసరపు శ్రమ" అంటే ఏమిటి ?
4. "సామాజికంగా అవసరపు శ్రమ" దేన్నిబట్టి నిర్ణయమవుతుంది ?
5. సాధారణ శ్రమ, నైపుణ్య శ్రమలకు గల తేడా ఏమిటి ?
6. విలువకు, ఖరీదు(ధర)కు గల తేడా ఏమి? వాటిమధ్య గల సంబంధం ఎలాంటిది ?
7. సరుకు ఖరీదు(ధర) దేనినిబట్టి నిర్ణయమవుతుంది ?
8. సప్లయికి, డిమాండ్‌కి మధ్య వైరుధ్యం ఎందుకేర్పడుతుంది ? ఈ వైరుధ్యం ఎప్పుడు రద్దవుతుంది ?
9. ఒక వస్తువు యింకో వస్తువుతో మారకం చేసుకోవచ్చని ఎప్పుడు నిర్ణయిస్తావు ?
10. వస్తు మార్పిడి విధానంలో మానవులు తమ సరుకులనెలా మార్చుకోగలిగారు ? అంటే వారికి అంచనాలెలా తెలిసాయి ?
11. వస్తు మార్పిడిలో "విశ్వజనీన సరిసమాన వస్తువు" అంటే ఏమిటి? మారకం యొక్క ఏ దశలో ఎందువల్ల దాని అవసరం ఏర్పడుతుంది ?
12. "విశ్వజనీన సరిసమాన వస్తువు"కు ఉండవలసిన లక్షణాలేమిటి ?
13. ఈనాటి "విశ్వజనీన సరిసమాన వస్తువు" ఏది ?
14. మానవుని శ్రమశక్తి కూడ వర్తకపు సరుకైందని ఎలా చెప్పగలవు ?
15. శ్రమశక్తి అనే సరుకు యొక్క విలువ ఎలా నిర్ధారణ అవుతుంది ?
16. శ్రమశక్తి విలువకూ, దాని ఖరీదు (ధర)కూ గల తేడా ఏమి ?
17. శ్రమశక్తి ఉత్పత్తిచేయగల సరుకుల విలువ, శ్రమశక్తి విలువ, శ్రమశక్తి ఖరీదు - వీటిని వివరించుము ?
18. అవసర శ్రమ, అదనపుశ్రమ అంటే ఏమిటి ?



## 12. "విశ్వజనీన సరిసమాన వస్తువు"కు ఉండవలసిన లక్షణాలేమిటి ?

"విశ్వజనీన సరిసమాన వస్తువు"కు ఉండవలసిన లక్షణాలు యివి:

1) అసంఖ్యాకమైన సరుకులో ఏ సరుకుల విలువనైనా తన శరీర పరిమాణం ద్వారా కొలిచేదిగా వుండాలి కాబట్టి, అది ఎటువంటి భాగాలుగానైనా ఎంత చిన్న భాగాలుగానైనా అవడానికి వీలైనదిగా వుండాలి.

2) మళ్ళీ కొన్ని భాగాలు కలిసినప్పుడు తేలిగ్గా కలిసిపోయేదిగా వుండాలి.

3) క్షీణించకుండా వుండాలి.

4) ఆద్యంతమూ ఒకే స్వభావము కల్గి వుండాలి.

5) తక్కువ బరువు కలదిగా ఉండాలి.

6) తక్కువ స్థలంలో యిమడాలి.

7) తక్కువ పరిమాణంతో ఎక్కువ విలువని వ్యక్తపరిచేదిగా ఉండాలి.

## 13. ఈనాటి "విశ్వజనీన సరిసమాన వస్తువు" ఏది ?

విశ్వజనీన సరిసమాన వస్తువుకు ఉండవలసిన లక్షణాలన్నీ వెండి, బంగారాలకు ఉన్నాయి. వీటిలో బంగారానికి మరీ ఎక్కువగా ఉంది. అందుకే అనేక సరుకులు "విశ్వజనీన సరిసమాన వస్తువు" రూపాలెత్తినప్పటికీ, మారకాల అభివృద్ధికి సంపద అభివృద్ధికి సరిపోయే విధంగా బంగారమే "విశ్వజనీన సరి సమాన వస్తువు"గా స్థిరపడింది. కావున బంగారం ఈనాటి "విశ్వ జనీన సరిసమాన వస్తువు".

## 14. మానవుని శ్రమశక్తి కూడ వర్తకపు సరుకైందని ఎలా చెప్ప గలవు ?

చారిత్రిక పరిణామాల క్రమంలో శ్రమించే మనిషికి, శ్రమించేందుకు అవసరమైన సాధనాలకు మధ్య ఉన్న మొట్టమొదటి సంబంధాన్ని త్రెంచివేయడం జరిగింది. శ్రమించే మనిషికి, శ్రమించేందుకు అవసరమైన సాధనాలకు మధ్య ఎప్పుడైతే ఎడబాటు వచ్చిందో, అప్పుడు ఈ పరిస్థితి నిలదొక్కుకొని అభివృద్ధి చెందింది. ఉత్పత్తి విధానంలో ఓ క్రొత్తమార్పు వచ్చింది. ఇది క్రొత్త రకమైన

సరుకులకు సంబంధించిన విలువ జ్ఞానం ఆ సమాజంలో మానవులకు అనుభవం ద్వారా ఏర్పడుతుంది. దానినిబట్టి సరుకుల మారకాల కొలతలు యించుమించుగా ఏర్పడుతుంటాయి.

**11. వస్తు మార్పిడిలో "విశ్వజనీన సరిసమాన వస్తువు" అంటే ఏమిటి ? మారకం యొక్క ఏ దశలో, ఎందువల్ల దాని అవసరం ఏర్పడుతుంది ?**

ఏ వస్తువునైతే ప్రపంచంలో ఉన్న యితర అన్ని వస్తువులతో మారకం చేసుకో వచ్చునో, దాన్నే "విశ్వజనీన సరిసమాన వస్తువు" అంటారు. సరుకుల ప్రపంచములో ఈ ఒక్క ఈక్వివలెంట్ తప్ప రెండో ఈక్వివలెంట్ వుండదు. ఇది సరుకుల ప్రపంచంలో వున్న సరుకులన్నిటికీ సంబంధించిన ఈక్వివలెంట్ కాబట్టి - "యూనివర్సల్ ఈక్వివలెంట్" అని కూడ అంటారు.

"విశ్వజనీన సరిసమాన వస్తువు" ఏర్పడడమనేది అంచెలంచెలుగా జరిగిందే గాని ఏదో ఒక రోజు హఠాత్తుగా ఒక వస్తువు "విశ్వజనీన సరిసమాన వస్తువు"గా అవతరించలేదు.

మారకం అభివృద్ధి క్రమం యొక్క (మొదట ప్రాథమిక విలువ రూపం, తరువాత విస్తృత విలువ రూపం) ఒకానొక దశలో సమాజంలో శ్రమ విభజన ఎక్కువై రూపం ఉన్న శ్రమలు (Concreate Labour) ఎక్కువై వేరు వేరు రకాల సరుకుల ఉత్పత్తి ఎక్కువైన కొద్ది ఎక్కువ సంఖ్యలో మారకాలు జరగవలసిన అవసరం ఎక్కువవుతుంది. సరుకుల ప్రపంచం పెరుగుతున్నకొద్దీ చాల తక్కువ సరుకులున్నపుడు పనికివచ్చిన మారకం పద్ధతులు పనికిరావు. ఎప్పుడో వారానికో, నెలకో ఒక్కో మారకం జరుగుతూవుంటే సమాజావసరాలు తీరక యిబ్బందిపడే పరిస్థితులు ఏర్పడినప్పుడు ఆ యిబ్బందులు తొలగించుకొనే మార్గం ఒకటి ప్రారంభమవుతుంది. ఏదో ఒక సరుకు తరుచుగా అందరికీ కావల్సిన సరుకుగా వుంటుందనుకుందాం. అందరూ తమ తమ సరుకులిచ్చి అందరికీ కావల్సిన ఈ సరుకును తీసుకుంటూ వుంటారు. ఈ రకంగా ఎక్కువ మందికి కావల్సిన ఒకే ఒక వస్తువు యితర అన్ని వస్తువులతో మారకం చేసుకొనే పద్ధతి ప్రారంభమౌతుంది. మారకం యొక్క ఈ దశలో "విశ్వజనీన సరి సమాన వస్తువు" యొక్క అవసరమేర్పడింది.



19. పెట్టుబడిదారులకు లాభం, సరుకులు తయారుచేసే క్రమంలో వస్తుందా ? లేక అమ్మేక్రమంలో వస్తుందా ?
20. అదనపుశ్రమను పెంచటానికి పెట్టుబడిదారుడు ఏయే పద్ధతులు అవలంబిస్తాడు ?
21. "దోపిడీ" అంటే ఏమిటి ?
22. అదనపు శ్రమను పెట్టుబడి దోచుకోవడం ఎప్పుడు రద్దవుతుంది ?
23. కార్మికుడు తెలిసికూడా పెట్టుబడి దారునికి అదనపు శ్రమను ఎందుకు చేస్తున్నాడు ?
24. అదనపు విలువ పెంచడానికి పెట్టుబడిదారుడు ఏయే పద్ధతులు అవలంబిస్తాడు?
25. పెట్టుబడి ఎన్ని భాగాలు? అవి ఏవి ?
26. స్థిర పెట్టుబడి, అస్థిర పెట్టుబడి - వీటి క్రిందికి ఏయే భాగాలు వస్తాయి ?
27. స్థిర, అస్థిర పెట్టుబడులకు పెట్టుబడిదారీ శాస్త్రజ్ఞులు ఏ అర్థం చెబుతారు ? మనం (కమ్యూనిస్టులం) ఏ అర్థం చెబుతాం ?
28. పెట్టుబడిదారీ శాస్త్రజ్ఞులు చెప్పినట్టు పెట్టుబడిని విభజించి చూస్తే నష్టమేమి ?
29. పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధికి ప్రధానమైన అడ్డంకి ఏది ? ఎందువల్ల ?
30. అస్థిర పెట్టుబడిక్రింద కేవలం కూలీలపై జీతాలకై పెట్టే మొత్తాన్ని మాత్రమే ఎందుకు చేర్చాలి ?
31. భూమిని జాతిపరం చేయాలనే నినాదాన్ని మొదట బూర్జువా వర్గం ఎందుకు తెచ్చింది ? చివరకు ఆ నినాదం నుంచి ఎందుకు వెనక్కు వచ్చింది ?
32. జాతి, దేశం వగైరా పదాలకు పెట్టుబడిదారీ మార్కెట్టుకు గల సంబంధం ఏమి ?
33. ఫ్యూడల్, పెట్టుబడిదారీ, సోషలిస్టు సమాజాలలో సరుకు పాత్ర ఏమి ?
34. "కమ్యూనిస్టు సమాజంలో సరుకు యొక్క స్వభావం రద్దవుతుంది." వివరించుము ?
35. వేతనాలు ఎన్ని రకాలు ? ఏ రకం కార్మికునికి లాభదాయకం ?
36. నామ మాత్రపు వేతనాలు, నిజమైన వేతనాలు అంటే ఏమిటి ?
37. మామూళ్ళు, మేరలు మొదలగునవి ఫ్యూడల్ పద్ధతా ? పెట్టుబడిదారీ పద్ధతా ?

38. అధికోత్పత్తి సంక్షోభం అంటే ఏమిటి ?

39. సంక్షోభంనుండి తప్పుకోవడానికి పెట్టుబడిదారులు అవలంబించే మార్గమేమి ?

40. పెట్టుబడిదారీ విధానాలలో కొన్నిసంవత్సరముల కొకమారు సంక్షోభం రావడానికి కారణమేమి ?

41. పెట్టుబడియొక్క అంగనిర్మాణానికీ, లాభపురేటుకూ గల సంబంధమేమి ?

42. ఘనాంగ నిర్మాణం, అల్పాంగ నిర్మాణం అంటే ఏమిటి ?

43. పెట్టుబడిదారీ విధానంలోనున్న వైరుధ్యాలేవి ? వానిలో ప్రధానమైనది ఏది ?

44. పై వైరుధ్యాలను ఎలా పరిష్కరించగలం ?

45. పారిశ్రామిక పెట్టుబడి, వర్తకపు పెట్టుబడి, వడ్డీ, ద్రవ్య పెట్టుబడి - వీటిని వివరించుము ?

46. ఫైనాన్సు పెట్టుబడి అంటే ఏమిటి ?

47. స్వేచ్ఛా వ్యాపార దశ, గుత్త వ్యాపార దశ అంటే ఏమిటి ?

48. గుత్త వ్యాపార దశకు దారితీసిన పరిస్థితులు ఏమిటి ?

49. సామ్రాజ్యవాదంయొక్క అయిదు లక్షణాలు ఏవి ?

50. సాధారణ సంక్షోభం అంటే ఏమిటి ?

51. "సామ్రాజ్యవాదం అంటేనే యుద్ధం" అనే లెనిన్ సూక్తిని వివరించుము ?

52. గుత్తవ్యాపార సంస్థలు సామ్రాజ్యవాదంలో పోటీని రద్దుచేస్తాయా ?

53. సామ్రాజ్యవాదం కేవలం వెనుకబడ్డ దేశాలనే గాక, అభివృద్ధి చెందుతున్న దేశాలను సైతం ఆక్రమించుకోడానికెందుకు ప్రయత్నిస్తుంది ?

54. "సామ్రాజ్యవాదం మరణశయ్యమీద వున్న పెట్టుబడిదారీ వ్యవస్థ" - లెనిన్ సూక్తిని వివరించుము ?



సమాజంలో సరుకుల సప్లై, డిమాండులు సరిసమానంగా వుండక, వాటి మధ్య వైరుధ్యం ఏర్పడుతుంది.

సోషలిస్టు సమాజంలో సరుకుల సప్లై-డిమాండుల మధ్య వున్న వైరుధ్యం రద్దవుతుంది.

## 9. ఒక వస్తువు యింకో వస్తువుతో మారకం చేసుకోవచ్చని ఎప్పుడు నిర్ణయిస్తావు ?

ఒక వస్తువు "విలువ" యింకొక వస్తువు 'విలువ'తో సమానమైనప్పుడు, ఈ రెండు వస్తువుల మధ్య మారకం జరగవచ్చును. అంటే ఒక వస్తువు ఉత్పత్తికి 'సామాజికంగా కావలిసిన శ్రమ' యింకొక వస్తువు ఉత్పత్తికి "సామాజికంగా కావలిసిన శ్రమ"తో సమానమైనప్పుడు ఈ రెండు వస్తువుల మధ్య మారకం జరగవచ్చును.

## 10. వస్తు మార్పిడి విధానంలో మానవులు తమ సరుకుల నెలా మార్చుకోగలిగారు ? అంటే వారికి అంచనా ఎలా తెలిసాయి ?

మానవులు గుంపులు, గుంపులుగా జీవించిన గణ సమాజంలో ఏ గణంలో తయారు చేసుకున్న వస్తువులు ఆ గణం వారికి ఉపయోగపు విలువలుగా మాత్రమే ఉండేవి. వస్తువుల మారకాలు చేసుకోవడమనే విషయం లేకుండానే మానవ సమాజానికి ఎన్నోవేల సంవత్సరాల కాలం గడిచింది.

సమాజాభివృద్ధి క్రమంలో, ఒక దశలో వస్తువుల మారకం అనేది పుట్టింది. మారకాలు అవసరమైనప్పుడు అప్పటి మానవులు వాళ్ళ అవసరాల కోసం వాళ్ళ వస్తువుల్ని మార్చుకున్నారు. విలువల్ని లెక్కకట్టుకోవడం అనేది లేకుండా, మారకాలన్నీ ఎప్పటికెలా కుదిరితే అలా జరిగేవి (By Chance).

"వస్తువు మార్పిడి విధానపు" ప్రారంభపు దశలో ఏ వస్తువు ఏ వస్తువుకి సమానంగా వుంటుందనే విషయం తెలియకపోయినా క్రమంగా వస్తువుల్ని తయారు చేసే అనుభవాన్ని బట్టి ఏ వస్తువును తయారు చేయడం తేలికో, ఏ వస్తువుని తయారు చేయడం కష్టమో, దేనిని దేనితో మార్చుకోవడం వల్ల నష్టము జరగదో మానవులలో ఒక అవగాహన ఏర్పడుతుంది. ఒక సమాజంలో ఉత్పత్తి అయ్యే

రూపాన్నే సరుకుకి వున్న అసలైన విలువగా పొరపాటు పడే ప్రమాదం వుంది. నిజానికి విలువ వేరూ, అది బయటకు కనపడే రూపం వేరూ.

ధర ఒక్కోసారి "విలువ" లేనిదాన్ని చెప్పేదిగా వుంటుంది. "విలువ" అనే గుణాత్మక సంబంధం లేకుండానే ధర వుంటుంది. మానవ శ్రమ అంటూ పెట్టని భూమికి కూడా ధర ఉండటంలో అర్థం ఏమిటి ?

ధరలో పై లక్షణాలను గ్రహించలేని ఆర్థికవేత్తలు, విలువనీ విలువ రూపాన్నీ వేరువేరుగా భావించరు. అసలు విలువకీ, ధర చూపించే విలువకీ ఏమీ తేడా వుండదంటారు.

## 7. సరుకు ఖరీదు (ధర) దేనినిబట్టి నిర్ణయమవుతుంది ?

సరకు ఖరీదు (ధర) సప్లయి-డిమాండుల మీద నిర్ణయమవుతుంది.

సరుకుల సప్లై కన్నా, కొనేవాళ్ళు ఎక్కువమంది వుంటే (డిమాండ్ ఎక్కువ వుంటే) ధర పెరుగుతుంది. సప్లై కన్నా డిమాండ్ తక్కువగా వుంటే ధర తగ్గుతుంది. అమ్మేవాళ్ళలో పోటీ ఎక్కువగా వుంటే ధర తగ్గుతుంది. కొనేవాళ్ళలో పోటీ ఎక్కువగా వుంటే ధర పెరుగుతుంది. ధరని నిర్ణయించేది సప్లై- డిమాండ్‌లే (Supply-demand).

## 8. సప్లైకి, డిమాండ్‌కు మధ్య వైరుధ్యం ఎందుకేర్పడుతుంది ? ఈ వైరుధ్యం ఎప్పుడు రద్దవుతుంది ?

సమాజంలో ఉన్న జనాభాకంతటికీ అన్ని వస్తువుల్నీ ఒకే రకంగా వుపయోగించుకోగల అవకాశాలు లేకపోవడం, మానవులు వస్తువుల్ని ఉపయోగించడమనేది ఆ వస్తువుకి గల వుపయోగపు విలువల్ని బట్టిగాక వాటి మారకం విలువల్నిబట్టి వుండడం, ఏ సరుకుకి ఎంత డిమాండ్ వుంటుందో సరుకు ఉత్పత్తిదారుడు అంచనా వేసుకోడానికి ఆస్కారం లేకపోవడం, స్వంతలాభాపేక్షని మార్గదర్శక సూత్రంగా ప్రవేటు ఉత్పత్తి దారులూ గ్రూపులు ఉత్పత్తి సాగించడం, ఉత్పత్తికి సంబంధించిన విషయాలలో ప్లానులేని పరిస్థితులు అమ్మేవాళ్ళ మధ్య పోటీని, కొనేవాళ్ళ మధ్య పోటీని తప్పనిసరి చెయ్యడం.

—ఇటువంటి కప్పల తక్కెడ వ్యవహారపు ఉత్పత్తి విధానం వున్న



## 1. సరుకు యొక్క రెండు లక్షణాలు ఏమిటి ?

వస్తుమార్పిడి విధానం : మానవసమాజం అభివృద్ధి చెందే క్రమంలోనే వస్తువుల "మారకం" (Exchange) అనేది ప్రారంభం అయింది. మారకం అనేది లేకుండా ప్రతి వ్యక్తి తనకు కావల్సిన వస్తువులన్నీ తానే తయారు చేసుకోవడం జరగదు. మానవులు మారకాలు ప్రారంభించిన మొదట్లో ఒక వస్తువును యిచ్చి, ఇంకో వస్తువును తీసుకొనే పద్ధతి తోనే తమ అవసరాలను గడుపుకునేవారు. ఇలా రెండు వస్తువుల మధ్య జరిగే మారకపు పద్ధతిని "వస్తుమార్పిడి విధానం" (Barter Method) అంటాం.

సరుకు (Commodity) : మారకం చేసుకునే ప్రతి వస్తువును "సరుకు" అంటాము. ఒక వ్యక్తి ఒక వస్తువును తయారుచేసి దానిని తానే వాడుకుంటే అది సరుకు అవదు. దానినే ఉచితంగా ఎవరికైనా ఇచ్చినా కూడ అది సరుకు అవదు. తన వస్తువుకు బదులుగా మరో వస్తువును తీసుకొని ఇస్తేనే సరుకు అవుతుంది. ఒక మారకం జరిగినప్పుడు ఆ మారకంలో నున్న రెండు వస్తువులు సరుకులవుతాయి. ప్రతి సరుకు వస్తువవుతుంది, కాని ప్రతి వస్తువు తప్పనిసరిగా సరుకు అవ్వాలని లేదు.

సరుకు యొక్క రెండు లక్షణాలు : సరుకైన వస్తువుకి రెండు లక్షణాలు వున్నాయి. 1) ఉపయోగపు విలువ (use value). 2) మారకపు విలువ (Exchange Value)

I. ఉపయోగపు విలువ : ఒక వస్తువుకు మనిషి అవసరాలను తీర్చే గుణం వుంటే అది ఆ వస్తువు యొక్క "ఉపయోగపు విలువ".

ఉదా :- బియ్యానికి ఆహారంగా పనికివచ్చే గుణం వుంది. నీళ్ళకు దాహం తీర్చేగుణం వుంది.

**ఉపయోగపు విలువకు సంబంధించిన కొన్ని విషయాలు :**

1) ఒక వస్తువు ఉపయోగపు విలువ ఎప్పుడూ ఆ వస్తువులో యిమిడి వున్న లక్షణాలలోనే ఉంటుంది.

2) వస్తువుకు ఉండే ఉపయోగపు విలువను అనుభవించాలంటే ఆ వస్తువును ఉపయోగించి తీరాలి.

3) ఉపయోగపు విలువలకు ఒక దానితో మరో దానికి సంబంధంలేదు. ఏ వస్తువుకావస్తువు విడిగానే ఉపయోగపడ్తుంది.

4) ఉపయోగపు విలువ ఒక యజమాని స్వంత హక్కుగా ఉండదు. ఒక వస్తువు ఎవరికో ఒకరికే ఉపయోగ పడటం, ఇతరులకైతే ఉపయోగ పడక పోవడం అంటూవుండదు.

5) ఉపయోగపు విలువలలో ఒకటి మంచిది, ఒకటి చెడ్డది అని లేదు. ఒకటి ఎక్కువదీ, ఒకటి తక్కువదీ అంటూలేదు.

6) రెండు వస్తువులలో దాదాపు అన్నీ ఒకే రకమైన లక్షణాలు ఉండి, ఒకటి రెండు లక్షణాలలో అతి చిన్న తేడా వుండడంవల్ల కూడ వాటి ఉపయోగపు విలువలు వేర్వేరు అవుతాయి.

7) గుణాలలో తేడా ఏమీ లేక, కేవలం పరిమాణంలో (పొడవు, వెడల్పు, ఎత్తు వంటి పరిమాణాత్మకమైన కొలతల్లో) తేడా వున్న వాటిని మాత్రం "ఏది ఎక్కువ ఏది తక్కువ" అని పోల్చి చూడవచ్చు.

II. మారకపు విలువ : మారకం వలన సరుకుకు ఏర్పడే లక్షణమే "మారకపు విలువ". "మారకం విలువ"ను విలువ అని వ్యవహరిస్తాం.

మార్కెట్లో ఒక సరుకు మారకం జరిగినప్పుడు దానిని నిర్దిష్ట, నిష్పత్తిలో, ఇతర సరుకులకు మార్చుకోవచ్చని తెలుస్తోంది. అనగా దానికి మారకపు విలువ ఉందని తెలుస్తోంది.

"మారకపు విలువ" ఒక సరుకు మరొక సరుకు ఏ నిష్పత్తిలో మార్చుకోవచ్చునో ఆ నిష్పత్తి రూపం ధరిస్తుంది. కనుక ఒక కిలోగ్రాము కాఫీని నాలుగు కిలోగ్రాముల చక్కరకు మార్చుకుంటే ఒక కిలోగ్రాము కాఫీ యొక్క మారకం విలువ నాలుగు కిలోగ్రాముల చక్కర అని చెప్పవచ్చు.

రెండు సరుకుల మధ్య ఏ విలువ ఆధారంతో మారకం జరుగుతుందో ఆ విలువే ఆ సరుకుల "మారకం విలువ". రెండు వస్తువుల మధ్య మారకం జరిగిందంటే ఆ రెండు వస్తువులు "విలువ" విషయంలో సమానంగా ఉన్నాయన్న మాట.



సరుకుతో మారినప్పుడు ఆ సరుకు బదులుగా ఎంత డబ్బు సరుకు వస్తుందో, ఆ వచ్చిన డబ్బు సరుకే మీరిచ్చిన సరుకుకి ధర అవుతుంది.

బంగారం డబ్బు సరుకుగా ఉండి, బట్ట బంగారంతో మారితే, ఆ బట్టకు బదులు, ఎంత బంగారం వస్తుందో ఆ బంగారంముక్కే ఆ బట్ట ధర.

ఇప్పటివరకు మనం, సరుకు యొక్క మార్కెట్టు ధర దాని విలువతో సరి పడుతుందని ఊహించుకొంటూ వచ్చాం. కాని బజారు ధరలు ఒక్కొక్కప్పుడు విలువ కన్నా ఎక్కువ ఉండవచ్చు. ఒక్కొక్కప్పుడు తక్కువగా వుండవచ్చు. ఈ ఎగుడు దిగుడులు సప్లయి-డిమాండ్‌ల మీద ఆధారపడి వుంటాయి. మార్కెట్టు ధర విలువ కంటే ఎక్కువగానో తక్కువగానో వుండటం ఎప్పుడూ జరుగుతుంది. ధర అసలు విలువ కన్నా ఎక్కువ అవడానికి గాని, తక్కువ అవడానికి గానీ, అసలు విలువనే ఆధారం చేసుకుంటుంది. పెరిగితే అసలు విలువనుంచి కొంత పెరుగుతుంది, తరిగితే అసలు విలువనుంచి కొంత తరుగుతుంది. అసలు విలువనుంచి మరీ ఎక్కువ పెరిగి పోకుండానూ, మరీ ఎక్కువ తరిగి పోకుండాను విలువ ఎప్పుడూ కంట్రోలు చేస్తూ వుంటుంది. ధర ఎప్పుడూ విలువ వైపే మొగ్గుతూ విలువ చుట్టూ తిరుగుతుంది.

ధర ఏర్పడడానికి మూలకారణం విలువే. ధరకు విలువకు ఉన్న సంబంధం యిదే.

ఒకానొక సమాజంలో సరుకుకు ఒకే విలువ వుంటుంది కాని ఒకే సరుకుకు వేరు వేరు ధరలు ఉండవచ్చు. ఒక సరుకు ఒక్కసారి మాత్రమే అమ్మడం, ఒక్కసారి మాత్రమే కొనడం అనేది ఉండదు. అనేక సార్లు అమ్మడం వుంటుంది. సప్లయి డిమాండుల మీద ఆధారపడి ఒక సరుకుకి ఎన్ని ధరలైన ఉండవచ్చును. అన్నీ ఒక్క సారే ఉండవు. ఒకదాని తరువాత ఒకటి వుంటాయి.

నిజమైన విలువ పరిమాణానికీ, ధరకూ మధ్య పరిమాణాత్మక అసమానత ఏర్పడటం అనేది (విలువ పరిమాణం నుండి ప్రక్కకి జరగడం అనేది) "ధర" స్వభావంలోనే సహజంగా వుంది. విలువకన్న ఎక్కువ లేక తక్కువ పరిమాణాన్ని కూడ అది వ్యక్తం చెయ్యగలుగుతుంది. అలా వ్యక్తం చెయ్యగలిగే లక్షణం ధరకు వుందనే సంగతి గ్రహించలేకపోతే, ధర ఏ రూపాన్ని చూపిస్తే ఆ

ఒక సరకు ఉత్పత్తికి సామాజికంగా అవసరమయ్యే శ్రమ ఈ క్రింది వానిపై ఆధారపడి వుంటుంది:

1) ఆ సమాజంలో (ఆ కాలంలో) అమలులో ఉన్న ఉత్పత్తి పరిస్థితులు (లేక సగటు పద్ధతులు).

2) ఆ కాలంలో వున్న ఉత్పత్తి పరికరాల కనీస సామర్థ్యం.

3) ఉత్పత్తి చేసే వ్యక్తుల సగటు చురుకుదనం (తీవ్రత) మరియు సగటు నైపుణ్యం.

### 5. సాధారణ శ్రమ, నైపుణ్యం (Skilled) శ్రమలకు గల తేడా ఏమిటి ?

భిన్నరకాల శ్రమల (కంసాలి శ్రమ, నేత శ్రమ, బరువులు మోసేవాని శ్రమ) క్లిష్టతలో భేదం వుంటుంది.

సాధారణ శ్రమ : సాధారణ శ్రమకు ప్రత్యేక శిక్షణ అవసరం లేదు.

ఉదా :- బరువులు మోపే వాని పని, చెట్లు నరికే వాని పని.

నైపుణ్య శ్రమ (Skilled Labour) : నైపుణ్య శ్రమకు ప్రత్యేక శిక్షణ అవసరం. నైపుణ్య శ్రమ వాస్తవానికి కొన్ని రెట్లు సాధారణ శ్రమ. ఎందుకంటే, అది అదే కాలంలో సాధారణ శ్రమ కంటే ఎక్కువ విలువను సృష్టిస్తుంది.

ఉదా : కంసాలి శ్రమ.

### 6. విలువకు, ఖరీదు (ధర)కు గల తేడా ఏమి ? వాటి మధ్య గల సంబంధం ఎలాంటిది ?

విలువ : ఒక సరుకు విలువను (మారకం విలువను) నిర్ణయించేది ఆ సరుకు ఉత్పత్తికి సామాజికంగా అవసరమైన శ్రమ. ఈ శ్రమను కొలిచే సాధనం కాలం. కావున ఒక సరుకు విలువ ఆ సరుకు తయారు కావడానికి అవసరమైన మొత్తం శ్రమ కాలం.

ఖరీదు లేక ధర (Price) : ద్రవ్య రూపంలో (డబ్బు రూపంలో) వ్యక్తం చేసే విలువే ధర లేక ఖరీదు. ఏదైనా ఒక సరుకు డబ్బు (డబ్బు కూడా సరుకే)



మారకపు విలువకు సంబంధించిన కొన్ని విషయాలు :

1) మారకం జరగాలి అంటే రెండు వస్తువులు ఉండాలి. ఒకదానిని ఇచ్చి రెండవ దానిని పుచ్చుకోవాలి.

2) యిచ్చే వస్తువు లాంటిది గాక యింకోరకం వస్తువు కావల్సివచ్చినప్పుడు మాత్రమే మారకం జరుగుతుంది.

3) మారకం జరిగే రెండు వస్తువులు ఇద్దరు వేర్వేరు యజమానులకు సంబంధించినవై వుంటాయి.

**ఉపయోగపు విలువ - మారకం విలువల తారతమ్యం :**

"మారకం విలువ" - ఉపయోగపు విలువ లాంటిది కాదు. దానికి పూర్తిగా విరుద్ధమైంది. ప్రతిఒక్క అంశంలోనూ దానికి వ్యతిరేకం అయినది.

"ఉపయోగపు విలువ" - వస్తువు శరీర లక్షణాలతో సంబంధించివుంటే, మారకం విలువ - వస్తువు శరీర లక్షణాలతో ఏ కోశాన సంబంధించి వుండదు. వస్తువు భౌతిక లక్షణాలతో ఏమీ సంబంధం లేకుండా వుంటుంది. ఉపయోగపు విలువ - వస్తువులో అంతర్గతంగా యిమిడివుంటే, మారకం విలువ-వస్తువుకి బయట వుంటుంది.

ఒక వస్తువు ఉపయోగపు విలువను తెల్సుకోవాలంటే ఆ వస్తువొకదానిని ఉపయోగిస్తే చాలు. ఒక వస్తువు మారకపు విలువ తెల్సుకోవాలంటే ఆ వస్తువు నింకొక వస్తువుతో విలువ సంబంధంలో (మారకపు సంబంధంలో) పెట్టితీరాలి. రెండు సరుకుల సంబంధంలోనే మారకం విలువ కన్పడుతుంది.

### 2. సరుకు విలువ (మారకం విలువ) దేన్నిబట్టి నిర్ధారణవుతుంది?

ప్రకృతిలో దొరికే పదార్థానికి మానవశ్రమ కలపడం చేతనే వస్తువులు తయారవుతాయి.

పదార్థము (Matter)+మానవశ్రమ (Labour)=వస్తువు (Thing)

ఉదా : మట్టి+కొంతశ్రమ=మట్టికుండ.

ఒక సరుకుకి "విలువ" ఏర్పడుతుంది అంటే ఆ సరుకు మానవశ్రమతో

తయారుకావడంవల్లనే. మానవశ్రమతో సంబంధంలేని పదార్థాలకు మారకం విలువ ఉండదు.

ఉదా : గాలికి, వాననీటికి మారకం విలువ లేదు.

విలువ ఏర్పడేది శ్రమవల్లనే.

కనుక, ఒక సరుకు యొక్క మారకం విలువను నిర్ణయించేది ఆ సరకు ఉత్పత్తికి వినియోగించబడిన సామాజిక అవసరశ్రమే.

ఒకే సామాజిక శ్రమగల సరుకు లన్నింటికి ఒకే విలువ ఉంటుంది. వాటి ఉత్పత్తికి అవసరమయ్యే శ్రమ మొత్తం పెరిగితే, సరుకుల విలువ పెరుగుతుంది; తగ్గితే విలువ కూడా తగ్గుతుంది.

కాలమే శ్రమను కొలిచే సాధనం.

కావున, ఒక సరుకు విలువ ఆ సరుకు తయారు కావడానికి అవసరమైన మొత్తం శ్రమ కాలం.

ఒక సరుకు యొక్క మారకం విలువను లెక్కగట్టేప్పుడు ఆఖరున వ్యయపరచబడ్డ శ్రమ మొత్తానికి అంతక్రితమే ముడిపదార్థాలకై వ్యయపరచిన శ్రమ మొత్తాన్ని కలపాలి. అంతేగాక పనిముట్లలోను, యంత్రాలలోను, పరికరాలలోను, బిల్డింగులలోను (ఇవన్నీ శ్రమకు సహాయకారులే) నిక్షేపింపబడి వున్న శ్రమ మొత్తంలో ఈ సరుకుకు వచ్చే భాగం కూడ దానికి కలపాలి.

ఒక సరుకు ఉత్పత్తికి అవసరమైన శ్రమ } = ముడిపదార్థాల నుండి ఈ సరుకుగా తయారు కావడానికి కొత్తగా వ్యయపరచబడిన శ్రమ+ పనిముట్లలోను, యంత్రాలలోనూ, పరికరాలలోను, బిల్డింగులలోనూ నిక్షేపింపబడివున్న శ్రమ మొత్తంలో ఈ సరుకుకు వచ్చే భాగం.

### 3. "సామాజికంగా అవసరశ్రమ" అంటే ఏమిటి ?

(Socially necessary Labour)

"సామాజికంగా అవసరశ్రమ" అంటే - ఆ సరుకు తయారయే సమాజంలో సాధారణంగా దాని తయారీకి అవసరమయ్యే శ్రమ.



లేక "సామాజికంగా అవసరశ్రమ" అంటే - ఆ సమాజంలో (ఆ కాలంలో) అమలులో వున్న సాధారణ ఉత్పత్తి పరిస్థితులలో (సగటు పద్ధతులలో) ఆ కాలంలో వున్న ఉత్పత్తి పరికరాల కనీస సామర్థ్యంలో, ఉత్పత్తి చేసే వ్యక్తుల సగటు చురుకుదనం (తీవ్రత), నైపుణ్యంతో ఒక వస్తువును ఉత్పత్తి చేయడానికి అవసరమైన శ్రమ.

ఉదా : చేనేత మగ్గాల మీదే బట్టలు నేసే కాలంలో ఒక గజం బట్ట నేయడానికి ఎంతకాలం పట్టేదో కరెంటు మిల్లులు ఉన్న రోజుల్లో అంతకాలం పట్టదు. అంటే చేనేత మగ్గాల మీద పూర్తిగా బట్టలు నేసే సమాజం, కరెంటు మిల్లులలో బట్టలు తయారు చేసే సమాజం ఒక్కలాంటివి కావు.

చేనేత మగ్గాల సమాజంలో ఒక గజం బట్ట తయారీకి అవసరమయ్యే కాలం అప్పటి "సామాజిక శ్రమ కాలం" అయితే, కరెంటు మిల్లుల సమాజంలో ఒక గజం బట్ట తయారీకి అవసరమయ్యే కాలం రెండో సమాజపు "సామాజిక శ్రమ కాలం" అవుతుంది.

సోమరి వ్యక్తి ఒక వస్తువుని ఎక్కువ కాలం పాటు చేస్తే దాని శ్రమ కాలం "సామాజిక శ్రమకాలం" కన్నా ఎక్కువగా లెక్కకురాదు. దాని విలువ ఎక్కువ అవదు. చురుగ్గా పనిచేసే వ్యక్తి సంగతి కూడ అంతే. చురుకైన నేత మనిషి గంట చేయవలసిన నేత పనిని అరగంటలోనే పూర్తి చేస్తే దాని "సామాజిక శ్రమ కాలం" తగ్గదు. అతని పని గంట పనిగానే లెక్కకు వస్తుంది. చురుకైన నేత మనిషి అర గంట మాత్రమే పని చేసి గంట విలువ తీసుకోగల్గుతున్నాడు, కనుక అతని చురుకుదనానికి ఫలితం లేకుండా పోవడం లేదు.

ఒక సరుకు శ్రమకాలం అంటే దానికి సామాజికంగా అవసరమైన శ్రమ కాలమనే అర్థంగాని, సోమరి వ్యక్తి చేసే శ్రమకాలం అనో, చురుకైన వ్యక్తి చేసే శ్రమకాలం అనో అర్థం కాదు.

### 4. "సామాజికంగా అవసరపు శ్రమ" దేన్ని బట్టి నిర్ణయమౌతుంది ?

"సామాజికంగా అవసరపుశ్రమ" - ఆ శ్రమ జరిగే ప్రదేశాన్ని బట్టి, ఆ శ్రమ జరిగే సమాజాన్ని బట్టి, ఆ సమాజపు మొత్తం ఉత్పత్తి విధానం అంతటినీ బట్టి నిర్ణయమౌతుంది.

ఉత్పత్తి అయ్యే సరుకులు స్వదేశంలోనే గాక ప్రపంచం నలుమూలల్లో అమ్మకం అయ్యే పరిశ్రమలు పాతకాలపు అవసరాలు, స్వదేశీ ఉత్పత్తులతోనే తీరేవి. వాటి స్థానంలో కొత్త అవసరాలు వచ్చి, దేశాంతర, ఖండాంతర వస్తువులు అవసరమయినాయి. గతంలో వివిధ ప్రాంతాలు, వివిధ జాతులు దేనిపాటికది ఏకాంతంగా స్వయం సమృద్ధిగా బతికేవి. ఇప్పుడాస్థితి పోయి నలువైపులా యిచ్చి పుచ్చుకోవడం సర్వత్ర వివిధ జాతులు ఒకదానిపై ఒకటి ఆధారపడటం జరుగుతుంది. భౌతిక వస్తువుల ఉత్పత్తిలో వున్న పరిస్థితే బౌద్ధిక ఉత్పత్తికి కూడ వర్తిస్తుంది. వివిధ దేశాల బౌద్ధిక ఉత్పత్తులు యావత్ ప్రపంచపు సమిష్టి ఆస్థి అవుతున్నాయి. జాతీయ ఏకపక్ష వికాసమూ, సంకుచిత మనస్తత్వమూ అంతకంతకూ అసంభవమౌతున్నాయి. వివిధ ప్రాంతీయ, జాతీయ సాహిత్యాల నుండి విశ్వ సాహిత్యం ఉద్భవిస్తుంది.

## 33. ఫ్యూడల్, పెట్టుబడిదారీ, సోషలిస్టు సమాజాలలో సరుకు పాత్ర ఏమి ?

ఫ్యూడల్ సమాజం : సమాజం యొక్క చారిత్రక అభివృద్ధి నుండి ఉత్పన్నమైన సరుకు ఉత్పత్తికి సామాజిక శ్రమవిభజన, ఉత్పత్తి సాధనాల స్వంత స్వామ్యము ప్రాతిపదిక.

సరుకు ఉత్పత్తి యొక్క అత్యంత తొలి రూపం చేతి పనివాళ్ళు, రైతులు చేసిన సన్నకారు ఉత్పత్తి, అనగా సరళమైన సరుకు ఉత్పత్తి. ఉత్పాదకుడే ఉత్పత్తి సాధనాలకు, తన శ్రమ ఉత్పాదితానికి సొంతదారుడిగా వుండే సామాజిక శ్రమ విభజన దానికి విలక్షణమైన గుణం. ఈ ఉత్పత్తి విధానం ఉత్పాదకుని సొంత శ్రమ మీద ఆధారపడి వుంది. అందువలన అందులో దోపిడీ అనేది లేదు. ప్రతి ఉత్పాదకుడు తన సొంత శ్రమ యొక్క ఫలితాలను సొంతపరచుకొనేవాడు. సరళమైన సరుకు ఉత్పత్తి బానిస సమాజంలోనూ, ఫ్యూడల్ సమాజంలోనూ అప్పటికే ఒక ఆర్థిక రంగంగా వుండింది. కానీ సరళమైన సరుకు ఉత్పత్తి ప్రబలమైన ఉత్పత్తి విధానంగా ఎప్పుడూలేదు. (ఉండజాలదు కూడా). ఎందుకంటే దాని అభివృద్ధిలోని అంతరంగిక వైరుధ్యాలు సన్నకారు ఉత్పాదకులు పొరలుగా చీలడానికి, అలావాళ్ళు అదృశ్యం కావడానికి దారి తీస్తాయి.

ఫ్యూడల్ ఉత్పత్తి విధానంలో ఉత్పత్తి స్థానికావసరాల కోసం జరిగేది.



వస్తువులుండాలి. అయితే యంత్రంలాగ మనిషి కూడా శిథిలమయిపోతూ వుంటాడు. అతని స్థానంలో మరో మనిషిని తెచ్చిపెడ్తు వుండాలి. అతని స్వంత పోషణ కవసరమైన వస్తువులేగాక శ్రామిక జాతిని పెంచి పోషించడానికి కూడా కొన్ని వస్తువులు అవసరమౌతాయి. అంతేకాదు, కార్మికుడు తన శ్రమశక్తిని వృద్ధిపరచుకునేందుకు, పనిలో నేర్పు అలవర్చుకొనేందుకు (అనగా చదువు, శిక్షణ మొ॥) కొన్ని వస్తువులు అవసరమై వుంటాయి. ఈ విధంగా అవసరమయ్యే వస్తువుల విలువలను బట్టి "శ్రమ శక్తి" అనే సరుకు యొక్క విలువ నిర్ణయమౌతుంది.

శ్రమశక్తి విలువలో ఈ క్రింది విలువలు చేరుతవి:

1) కార్మికుని తిండి, బట్ట మొ॥ జీవనాధార వస్తువుల విలువ.

2) కార్మికుని సామాజిక, సాంస్కృతిక అవసరాలను తీర్చే వస్తువుల విలువ.

3) కార్మికుని కుటుంబసభ్యుల పోషణకు అయ్యే జీవనాధార వస్తువుల విలువ.

4) కార్మికుడు తన వృత్తి కొరకు శిక్షణ పొందడానికి, నైపుణ్యం సంపాదించుకోడానికి అయ్యేఖర్చు. (అతని శ్రమ నైపుణ్యాలు ఎక్కువగా వుంటే శిక్షణ ఖర్చు ఎక్కువగా వుంటుంది).

కార్మికుని జీవనాధార వస్తువులన్నిటి విలువ వాటి ఉత్పత్తికి సామాజికంగా అవసరమైన శ్రమ ఖర్చుచేత నిర్ణయించ బడుతుంది. వాస్తవానికి ఈ ఖర్చే శ్రమ శక్తి విలువ. భౌతింకగా అవిసర్జనీయమైన జీవనాధార వస్తువుల విలువ శ్రమశక్తి విలువయొక్క కనీస పరిమితి.

## 16. శ్రమశక్తి విలువకూ, దాని ఖరీదు (ధర)కు గల తేడా ఏమి?

శ్రమశక్తి విలువ : శ్రమశక్తిని సృష్టించడానికి, వృద్ధిపరచడానికి, నిర్వహించడానికి, నిలబెట్టి ఉంచడానికి అవసరమయ్యే వస్తువుల విలువను శ్రమశక్తి విలువ అంటాము.

శ్రమవేరు, శ్రమశక్తి (శ్రమించేశక్తి) వేరు. ప్రతి సరుకులోనూ శ్రమ వుంటుంది. కాని శ్రమ అనేది సరుకు కాదు. కనుక శ్రమకు విలువ ఉండజాలదు. శ్రమ అనేది ఒక ప్రక్రియ: శ్రమశక్తి వినియోగం అనే ప్రక్రియ. కార్మికుడు అమ్మే

సరుకు శ్రమ కాదు. అది శ్రమశక్తి (శ్రమించే శక్తి). కార్మికుడు శ్రమ చేయుటకు కొంత శక్తిని వినియోగించుతున్నాడు. కార్మికుడు పని చేయుటకు వినియోగించే శక్తిని (పని చేయడానికి అతనికి గల సామర్థ్యాన్ని) శ్రమశక్తి అంటున్నాం. శ్రమ శక్తి వలనే సరుకులకు విలువ ఏర్పడుతున్నది. ఈ శ్రమశక్తి విలువ (అనగా దానిని పోషించడానికి అవసరమైన జీవితావసర వస్తువుల విలువ) కార్మికునికే చెందాలి. కాని పెట్టుబడిదారీ సమాజంలో అలా జరగటంలేదు.

శ్రమశక్తి (ధర) ఖరీదు : ద్రవ్యరూపంలో (డబ్బురూపంలో) వ్యక్తంచేసే శ్రమశక్తి విలువను శ్రమశక్తి ధర అని అంటాం. అనగా శ్రమశక్తిని పోషించడానికి అవసరమైన జీవితావసర వస్తువుల విలువను ద్రవ్యరూపంలో (డబ్బు రూపంలో) వ్యక్తంచేసినప్పుడు అది శ్రమశక్తి ధర అవుతుంది. కార్మికుడు తన శ్రమశక్తిని పెట్టుబడిదారునికి అమ్ముకుంటాడు. కార్మికుని శ్రమశక్తి విలువను (శ్రమశక్తి విలువ అనే భావంతో లేక శ్రమశక్తి విలువ పేరుతో - ఇదే భ్రాంతి) పెట్టుబడిదారుడు జీతం రూపంలో (డబ్బు రూపంలో) కార్మికునికి చెల్లించుచున్నాడు. అంటే కార్మికుని శ్రమశక్తిని పోషించడానికి అవసరమైన జీవితావసర వస్తువుల విలువలను ద్రవ్యరూపంలో వ్యక్తంచేసినప్పుడు, వచ్చే డబ్బు (ఇదే శ్రమశక్తి ధర) ఎంత వుంటుందో అంత జీతం కార్మికునికి చెల్లించాలి. కాని పెట్టుబడిదారుడు అలా చేయడంలేదు.

సరుకుల ఉత్పత్తి విధానంలో, అనగా పెట్టుబడిదారీ విధానంలో, సరుకు ధర సప్లై - డిమాండ్‌ల బట్టి సరుకు విలువకు కాస్త అటూ యిటూగా వుంటుందని చూశాం. కాని శ్రమశక్తి ధర విషయంలో అలా కాదు. శ్రమశక్తి అనే సరుకు యొక్క సప్లై డిమాండుకన్న ఎక్కువగా వుంటుంది కావున శ్రమశక్తి ధర (జీతం రూపంలో నున్నది) ఇతర సరుకులవలె కాక సాధారణంగా అసలు శ్రమశక్తి విలువ కన్నా తక్కువగా వుంటుంది. అంటే కార్మికుడు తన శ్రమశక్తిని అమ్ముకొన్నా, తన జీవితావసర వస్తువుల్ని పూర్తిగా పొందలేడు. ఒకవేళ అతని అవసరాలకు సరిపోయే సరుకుల విలువకు సమానమైన జీతాన్ని పొందినా, ఈ జీతం (డబ్బు) అతడు ఉత్పత్తి చేసిన సరుకుల విలువలకన్నా తక్కువగా ఉంటుంది.



వలన, భూమిని జాతిపరం చేయాలనే నినాదాన్ని మొదట బూర్జువా వర్గం తెచ్చింది.

అయినప్పటికీ భూమి జాతీయకరణలో బూర్జువా వర్గానికి ఆసక్తిలేదు. బూర్జువా వర్గమే ముఖ్యంగా ఫైనాన్షియల్ ప్రభుమండలి భూ ఆస్తిని సంపాదించుకొంది. అందువలన గుత్తబూర్జువా వర్గపు ఆర్థిక ప్రయోజనాలు భూస్వాముల ఆర్థిక ప్రయోజనాలతో పెనవేసుకున్నాయి. బూర్జువా వర్గానికి పెద్ద సొంత భూస్వామ్యాన్ని రద్దుచేసే సాహసంలేదు. ఎందుకంటే, కార్మికవర్గపు విప్లవోద్యమం, బలం పుంజుకునే సమయంలో ఇది "సొంత ఆస్తి" పునాదులనే ఊపివేయవచ్చునని బూర్జువా వర్గానికి భయం. తరుచుగా ముఖ్యంగా వర్ధమాన దేశాలలో బూర్జువా వర్గం, పెరుగుతున్న ప్రజాతంత్ర ఉద్యమంతోనూ, కార్మికవర్గానికి రైతాంగానికి మధ్యగల పొత్తుతోనూ చేసే పోరాటంలో ఫ్యూడల్ ప్రభువుల అండదండల కొరకు ప్రయత్నిస్తుంది. అందువలన బూర్జువా వర్గం భూమిని జాతిపరం చేయాలనే నినాదం నుంచి వెనక్కు వచ్చింది.

## 32. జాతి, దేశం వగైరా పదాలకు పెట్టుబడిదారీ మార్కెట్టుకు గల సంబంధం ఏమిటి ?

పెట్టుబడిదారీ వర్గం ఉత్పత్తి చేసే సరుకులకు నిత్యం విస్తరించే మార్కెట్టు కావాలి. కనుక ఆ అవసరం ఆ వర్గాన్ని ప్రపంచం నలుమూలలకు తరుముతుంది. ఆ వర్గం అన్నిచోట్లా గూడు కట్టుకోవాలి. అన్ని చోట్ల స్థిర నివాసం ఏర్పర్చుకోవాలి. అన్నిచోట్ల సంబంధాలు నెలకొల్పుకోవాలి.

పెట్టుబడిదారీ వర్గం ప్రపంచం అంతటినీ తన మార్కెట్టుగా చేసుకోవడం ద్వారా ప్రతిదేశంలోనూ సరుకుల ఉత్పత్తికి, సరుకుల వినియోగానికి జాతి మతాతీత స్వభావం కల్పించింది. సనాతనవాదులకు, మనకు క్షోభ కల్గేటట్టుగా అది పరిశ్రమల కాళ్ళక్రింద జాతీయ భూమిని తొలగించివేసింది. పురాతన కాలంలో స్థాపించబడిన జాతీయ పరిశ్రమలన్నీ నాశనమైనాయి. ఇంకా ఏమైన మిగిలి వుంటే అవి రోజురోజుకీ నాశనం అవుతున్నాయి. వాటి స్థానంలో కొత్త పరిశ్రమలు వస్తున్నాయి. సకల నాగరిక జాతులకు జీవన్మరణ సమస్య అయిన పరిశ్రమలు, దేశీయ ముడి పదార్థాలను గాక దూరాతి దూర ప్రాంతాల ముడిపదార్థాలను వినియోగించుకొనే పరిశ్రమలు

**29. పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధికి ప్రధానమైన అడ్డంకి ఏది? ఎందువల్ల ?**

భూస్వామ్య విధానంలో (ఫ్యూడలిజం) రైతాంగం యొక్క ఆర్థిక స్థితి, దినం దినం క్షీణించడం వల్ల సరుకులకు సరియైన మార్కెట్టు లభించదు. రవాణా సౌకర్యాలను వృద్ధిచేయడంలో రాజరిక శక్తులకు శ్రద్ధ వుండదు. కనుక, అది మార్కెట్టు అభివృద్ధికి పెట్టుబడిదారీ ఉత్పత్తి అభివృద్ధికి ఆటంకంగా తయారవుతుంది.

**30. అస్థిర పెట్టుబడి క్రింద కేవలం కూలీలపై జీతాలకై పెట్టే మొత్తాన్ని మాత్రమే ఎందుకు చేర్చాలి ?**

పెట్టుబడిదారుడు కార్మికుల శ్రమశక్తిని వారికి జీతాలను మాత్రమే (డబ్బును మాత్రమే) యిచ్చి కొంటాడు. కార్మికులు తమ శ్రమ ద్వారా ఉత్పత్తి సాధనాల విలువను, కొత్త సరుకు యొక్క విలువకు బదలాయించడమేగాక, ఒక కొత్త విలువను కూడా సృష్టిస్తారు. తమ శ్రమశక్తి విలువకంటే పెద్దదైన దాన్ని అనగా కొత్తగా తయారయ్యే వస్తువులలో (ఉత్పత్తి ప్రక్రియలో పెరిగే భాగంలో) అదనంగా చేర్చబడే శ్రమ మొత్తం అస్థిర పెట్టుబడి నుండి (జీతాలనుండి) మాత్రమే వస్తుంది. అందువలన, శ్రమశక్తిని కొనడానికి ఖర్చుపెట్టబడే భాగాన్ని అనగా కూలీలపై జీతాలకై పెట్టే మొత్తాన్ని మాత్రమే అస్థిర పెట్టుబడి క్రింద చేర్చడం జరుగుతుంది.

**31. భూమిని జాతిపరం చేయాలనే నినాదాన్ని మొదట బూర్జువా వర్గం ఎందుకు తెచ్చింది ? చివరకు ఆ నినాదంనుంచి ఎందుకు వెనక్కు వచ్చింది ?**

పెట్టుబడిదారీ వ్యవస్థలో భూమి జాతీయకరణ (భూమిని, జాతి పరం చేయడం) పరిశ్రమల నుండి, వ్యవసాయానికి పెట్టుబడి ప్రవాహాన్ని సులభపరుస్తుంది. వ్యవసాయంలో సృష్టింపబడే "అధిక అదనపు విలువ" అదనపు విలువ యొక్క పునఃపంపకపు సార్వత్రిక ప్రక్రియలో కలుస్తుంది. తత్ఫలితంగా, పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ అన్ని శాఖలలోనూ సగటు లాభం పెరుగుతుంది. అంతేగాక, పరమ కౌలు రద్దవుతే, వ్యవసాయ ఉత్పాదితపు ధరలు తగ్గుతాయి. తత్కారణంగా "శ్రమ శక్తి" విలువ తగ్గుతుంది. అప్పుడు సాపేక్ష అదనపు విలువ పెరుగుతుంది. అందు



**17. శ్రమశక్తి ఉత్పత్తి చేయగల సరుకుల విలువ, శ్రమశక్తి విలువ, శ్రమశక్తి ఖరీదు - వీటిని వివరించుము ?**

శ్రమశక్తి విలువ : శ్రమశక్తిని సృష్టించడానికి, వృద్ధిపరచడానికి, నిర్వహించడానికి, నిలబెట్టి ఉంచడానికి అవసరమయ్యే వస్తువుల విలువనే శ్రమశక్తి విలువ అంటాం. లేక శ్రమశక్తిని పోషించడానికి అవసరమైన జీవితావసర వస్తువుల విలువనే శ్రమశక్తి విలువ అంటాం.

శ్రమశక్తి ఖరీదు : ద్రవ్యరూపంలో (డబ్బురూపంలో) వ్యక్తంచేసే శ్రమశక్తి విలువను శ్రమశక్తి ధర లేక శ్రమశక్తి ఖరీదు అంటాం.

శ్రమశక్తి ఉత్పత్తి చేయగల సరుకుల విలువ : శ్రమశక్తిని కొన్న పెట్టుబడిదారుడు దానిని కొత్త విలువగల కొత్త సరుకులను సృష్టించడానికి ఉత్పత్తిలో వినియోగిస్తాడు. ఈ విధంగా కార్మికుని శ్రమచేత సృష్టింపబడిన సరుకుల విలువనే శ్రమశక్తి ఉత్పత్తి చేయగల సరుకుల విలువ అంటాం.

పెట్టుబడిదారుడు కార్మికుని శ్రమశక్తిని కొన్నంతనే మిగతా కొనుగోలుదారుల అందరిలాగా అతడుకూడ తాను కొన్న సరుకును అనుభవించడానికి లేదా ఉపయోగించుకోడానికి హక్కును కల్గివుంటాడు. శ్రమించేశక్తి యొక్క విలువ (శ్రమశక్తి యొక్క విలువ) శ్రమశక్తిని పోషిస్తూ మళ్ళీ మళ్ళీ ఉత్పత్తి చేసేందుకు అవసరమైన శ్రమ మొత్తం మీద ఆధారపడి వుంటుంది. కాని, ఆ శ్రమశక్తి యొక్క వాడకం కార్మికుని శారీరక బలం మీద, క్రియాశక్తి మీద ఆధారపడుతుంది. దానికే పరిమిత మౌతుంది. గుర్రానికి అవసరమయ్యే తిండి వేరు, అది మనిషిని మోయగల శక్తి వేరు. అలాగే శ్రమశక్తి యొక్క రోజువారీ, నెలవారీ విలువ వేరు, ఆ శక్తిని ఒక్క రోజులో లేదా నెలలో ఉపయోగించుకోవడం వేరు. శ్రమశక్తి విలువను నిర్ణయించే శ్రమ, దాన్ని (శ్రమశక్తిని) వినియోగించుకోగల శ్రమ మొత్తాన్ని నిర్ణయించదు. శ్రమశక్తి విలువకు, శ్రమశక్తి ఉత్పత్తి చేయగల విలువకు భేదం వుంటుంది. శ్రమశక్తి ఉత్పత్తి చేయగల సరకుల విలువ శ్రమశక్తి విలువకన్నా ఎక్కువ వుంటుంది.

## 18. అవసరశ్రమ, అదనపుశ్రమ అంటే ఏమిటి ?

ఉదా : శ్రమశక్తి యొక్క దినసరి విలువ ఆరు రూ॥లు అనుకుందాం. కార్మికుడు గంటకు $1\frac{1}{2}$ రూ॥ల విలువను సృష్టిస్తే దినసరి శ్రమశక్తి విలువ నాలుగు గంటలలో పునరుత్పత్తి చేయబడుతుంది. అంటే పెట్టుబడిదారుడు తాను కొన్న శ్రమశక్తిని నాల్గుగంటలసేపే ఉపయోగిస్తాడని కాదు - అతడు ఒక రోజు పనికి గానూ, కార్మికుణ్ణి కూలికి పెట్టుకున్నాడు కనుక కార్మికునితో రోజుకు 8గం॥లు పని చేయించగలడు.

పెట్టుబడిదారుడు కార్మికుని శ్రమను కొనడు. అతను పనిచేసే సామర్థ్యాన్ని కొంటాడు. మన ఉదాహరణలో కార్మికుడు తన శ్రమశక్తి విలువకు రెండురెట్లు విలువను సృష్టిస్తాడు. కార్మికుడు శ్రమశక్తి విలువను మించి సృష్టించే అధిక విలువే పెట్టుబడిదారుడు సొంతపరుచుకొనే అదనపు విలువ. ఈ విధంగా కార్మికుడు తన శ్రమశక్తి విలువను పునరుత్పత్తి చేయడానికి అవసరమయినంతకంటె ఎక్కువ కాలం పనిచేస్తాడు గనుక అదనపు విలువ ఏర్పడుతుంది.

కార్మికుని పనిదినాన్ని రెండు భాగాలుగా విభజించవచ్చు. పనిదినంలో మొదటి భాగం కార్మికుడు తన శ్రమశక్తి విలువకు సమానమైన విలువను సృష్టిస్తాడు. దీనిని అవసరశ్రమ కాలం అంటారు. ఈ శ్రమను అవసరశ్రమ అంటారు. అవసర శ్రమకు పెట్టుబడిదారుడు కార్మికునికి డబ్బు చెల్లిస్తాడు. పనిదినంలోని తక్కిన భాగంలో కార్మికుడు తన శ్రమశక్తి విలువను మించి అధిక విలువను సృష్టిస్తాడు. ఈ భాగాన్ని అదనపు శ్రమ కాలమని, ఈ శ్రమను అదనపు శ్రమ అనీ అంటారు. అదనపు శ్రమకు పెట్టుబడిదారుడు డబ్బు చెల్లించడు. అదనపు శ్రమ అనగా డబ్బు చెల్లించని కార్మికుని శ్రమ, అదనపు విలువను సృష్టిస్తుంది. అదనపు శ్రమా, అదనపు ఉత్పత్తీ అభివృద్ధి చెందిన ఏ సమాజంలోనైనా వుంటాయి. కానీ అదనపు విలువ పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థయొక్క విశిష్ట లక్షణం. అది పెట్టుబడిదారీ వర్గానికి, కార్మిక వర్గానికి మధ్యగల సంబంధాలను, కార్మికుని శ్రమమీద పెట్టుబడి చేసే దోపిడికి చెందిన సంబంధాలను వ్యక్తం చేస్తుంది. ఆర్థిక, ఆర్థికేతర నిర్బంధాల సమ్మేళనం మీద ఆధారపడి బానిసలమీద ఫ్యూడల్‌దాసుల మీద జరిగే బహిరంగ దోపిడీలకు భిన్నంగా పెట్టుబడిదారీ దోపిడి ప్రచ్ఛన్నమైనది.



(category) అని వాళ్ళు అంటారు. వాళ్ళ పెట్టుబడిలోని కొన్ని ఇతర భాగాలను అస్థిర పెట్టుబడి అంటారు. దీనికి మనం (కమ్యూనిస్టులం) ఈ క్రింది విధంగా అర్థం చెబుతాం: వాస్తవంలో ఉత్పత్తి సాధనాలే పెట్టుబడి కాదు. అవి పెట్టుబడిదారుని ఆస్తి అయి కార్మికులను దోపిడి చేయడానికి ఉపయోగించబడినప్పుడు మాత్రమే పెట్టుబడి అవుతాయి. ఉత్పత్తి సాధనాలు ఎల్లప్పుడు ఉండినాయి; ఎల్లప్పుడు ఉండబోతాయి. కాని అవి ఎల్లప్పుడు పెట్టుబడిగా లేవు; ఉండబోవు. అదనపు విలువను మొత్తం పెట్టుబడి సృష్టించదు; అస్థిర పెట్టుబడి మాత్రమే, అనగా కార్మికుల శ్రమ సృష్టిస్తుంది. కనుక, స్థిర, అస్థిర భాగాలుగా పెట్టుబడి విభజన కార్మికులకు, పెట్టుబడిదారులకు మధ్యగల అసలైన సంబంధాలనూ, పెట్టుబడిదారీ దోపిడి సంబంధాలను తెలుపుతుంది.

## 28. పెట్టుబడిదారీ శాస్త్రజ్ఞులు చెప్పినట్లు పెట్టుబడిని విభజించి చూస్తే నష్టమేమి ?

ఉత్పత్తి సాధనాలు, ధనం, సరుకులు అనే వస్తువుల సహాయంతో (వీటినే పెట్టుబడి అని పెట్టుబడిదారీ శాస్త్రజ్ఞులు చెబుతారు) పెట్టుబడిదారీ వర్గానికి, కార్మిక వర్గానికి మధ్యగల ఉత్పత్తి సంబంధాలు సాగించబడుతాయి. దీనివలన ఈ వస్తువులే తమ స్వంతదారునికి (పెట్టుబడిదారునికి) అనార్జిత ఆదాయాన్ని (unearned income) తెస్తాయన్న అభిప్రాయం కల్గుతుంది. కార్మికుల దోపిడిని మరుగు పరచడానికి పెట్టుబడిదారీ శాస్త్రజ్ఞులు ఈ దురభిప్రాయాన్ని వినియోగించుకొంటారు. తద్వారా వాళ్ళు కార్మికులను, పెట్టుబడిదారులను దోపిడి చేయబడేవాళ్ళు గానూ, దోపిడి చేసేవాళ్ళుగాను గాక, పెట్టుబడిదారీ సమాజంలోని శత్రుత్వరహిత వర్గాలుగా, సమరసంగా జీవిస్తూ ఒకే ప్రయోజనాలు కల్గిన వాళ్ళుగా చిత్రించడానికి పూనుకుంటారు.

పెట్టుబడిదారీ వాస్తవం ఈ పెట్టుబడి సిద్ధాంతాలను పూర్వపక్షం చేస్తుంది. పెట్టుబడిదారీ దేశాలలోని కార్మికవర్గపు నిజమైన స్థితిని పరిశీలిస్తే, కార్మికులపై దోపిడి మరింత తీవ్రమైందని, కార్మికవర్గానికి పెట్టుబడిదారీవర్గానికి మధ్యగల శత్రుత్వాలు అత్యంత నిశిత (తీవ్ర) రూపాలు ధరించాయని వెల్లడవుతుంది.

ఉత్పత్తి ప్రక్రియలో ఉత్పత్తి సాధనాలు అనుభుక్తమౌతాయి: అవి ఉపయోగపు విలువగా తమ మొదటి రూపాన్ని కోల్పోయి కొత్త ఉపయోగపు విలువగా మారుతాయి. (ఉదా : దూది నూలు అవుతుంది). అవి అనుభుక్తమైనప్పుడు వాటి విలువ అదృశ్యం కాదు: కార్మికుని నిర్దిష్ట శ్రమద్వారా అది కొత్త సరుకు యొక్క విలువకు బదలాయింపబడుతుంది. ఆ ప్రక్రియలో వాటి విలువ యొక్క పరిమాణం మారదు. బదలాయింపబడిన విలువ అనుభుక్తమైన విలువకు సమానంగా వుంటుంది. అందువల్లనే ఉత్పత్తి సాధనాలలో మూర్తీభవించిన (embodied) పెట్టుబడి భాగాన్ని మార్క్స్ స్థిర పెట్టుబడి అన్నాడు.

శ్రమ శక్తి మీద ఖర్చు పెట్టబడే తక్కిన పెట్టుబడి భాగం విషయం వేరు. ఒక పెట్టుబడిదారీ సంస్థలోని కార్మికుడు తన శ్రమద్వారా ఉత్పత్తి సాధనాల విలువను కొత్త సరకు యొక్క విలువకు బదలాయించడమే గాక, ఒక కొత్త విలువను కూడ సృష్టిస్తాడు. తన శ్రమశక్తి విలువ కంటే పెద్దదైనదాన్ని, అందువలన, శ్రమశక్తిని కొనడానికి ఖర్చుపెట్టబడే పెట్టుబడి భాగాన్ని, ఉత్పత్తి ప్రక్రియలో పెరిగే భాగాన్ని మార్క్స్ అస్థిర పెట్టుబడి అన్నాడు.

స్థిర, అస్థిర భాగాలుగా పెట్టుబడి యొక్క విభజన మొదట మార్క్స్ చేత నిర్వచించబడింది. విలువ, అదనపు విలువ ఏర్పడడంలో పెట్టుబడిలోని ఈ రెండు భాగాలు నిర్వహించే భిన్నక్రియల మీద ఆయన ఈ విభజనను స్థాపించినాడు. అదనపు విలువను మొత్తం పెట్టుబడి సృష్టించదనీ, అస్థిర పెట్టుబడి మాత్రమే, అనగా కార్మికుల శ్రమ సృష్టిస్తుందనీ ఈ విభజన తెలుపుతుంది. కనుక స్థిర, అస్థిర భాగాలుగా పెట్టుబడి యొక్క విభజన కార్మికులకూ, పెట్టుబడిదార్లకు మధ్యగల అసలైన సంబంధాలను, పెట్టుబడివారీ దోపిడి సంబంధాలను తెలుపుతుంది.

## 27. స్థిర, అస్థిర పెట్టుబడులకు పెట్టుబడిదారీ శాస్త్రజ్ఞులు ఏ అర్థం చెబుతారు? మనం (కమ్యూనిస్టులం) ఏ అర్థం చెబుతాం?

స్థిర, అస్థిర భాగాలుగా పెట్టుబడి యొక్క విభజనను పెట్టుబడిదారీ శాస్త్రజ్ఞులు గుర్తించరు. వాళ్ళు పెట్టుబడి అంటే పాదార్థికాంశాలు-ఉత్పత్తి సాధనాలు, ధనం, సరుకులు-అని అంటారు. అందువలన పెట్టుబడి అనేది నిత్యమైన ధాతువు



అదనపు విలువ రేటు : అవసర శ్రమతో, అదనపు శ్రమకు గల నిష్పత్తి అదనపు విలువ రేటును వ్యక్తం చేస్తుంది.

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{అదనపు శ్రమ}}{\text{అవసర శ్రమ}}$$

అదనపువిలువ రేటు కార్మికునిమీద పెట్టుబడిదారుడు చేసే దోపిడీ ప్రమాణాన్ని వ్యక్తం చేస్తుంది. కార్మికుడు పనిదినంలో ఎంత భాగం తన కొరకు పని చేసిందీ, ఎంత భాగం అదనపు విలువను సృష్టిస్తూ పెట్టుబడిదారునికి పని చేసిందీ తెలుపుతుంది.

అదనపు విలువ పరిమాణం : పెట్టుబడిదారీ దోపిడి యొక్క పరమమైన విస్తృతిని సూచించేది అదనపువిలువ రేటు కాదు: అదనపు విలువ పరిమాణం. అదనపు విలువ పరిమాణం అంటే, పెట్టుబడిదారుడు తన సంస్థలో వినియోగింపబడిన కార్మికులందరి మీద చేసే దోపిడీ నుండి పొందే అదనపు విలువ యొక్క పరమమైన పరిమాణం. పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధిలో "అదనపు విలువ పరిమాణం" "అదనపు విలువ రేటు" కంటే కూడా వేగంగా పెరుగుతుంది. దీనికి కారణం ఏమిటంటే దోపిడీ రేటుతోబాటు దోపిడి చేయబడే వాళ్ళ సంఖ్య కూడా పెరగడం.

## 19. పెట్టుబడిదారులకు లాభం, సరుకులు తయారుచేసే క్రమంలో వస్తుందా? లేక అమ్మే క్రమంలో వస్తుందా?

అదనపు విలువను, అంటే సరుకు యొక్క మొత్తం విలువలో కార్మికుని అదనపు శ్రమ, లేక ప్రతిఫలం ముట్టని శ్రమ, ఏ భాగంలో వుంటుందో ఆ భాగాన్ని లాభమని పిలుస్తారు.

కొంత దీర్ఘకాల వ్యవధిలో సరుకుల సప్లై-డిమాండ్‌లు ఎప్పుడూ ఒక దానితో ఒకటి సరిపడేటట్లు మారుతుండడంవల్ల అన్ని రకాల సరుకులు వాటి వాటి విలువలకే అమ్మడవుతాయి.

కార్మికుడు ఉత్పత్తి చేసిన సరుకు విలువ, దానిలోవున్న మొత్తం శ్రమను బట్టి నిర్ణయమౌతుంది. కానీ విలువను సృష్టించిన ఆ శ్రమ మొత్తంలో కొంత భాగానికి మాత్రమే సమానమైన విలువ జీతం రూపంలో యివ్వబడుతుంది. రెండవ భాగానికి

యివ్వడం వుండదు. అంటే ఆ సరుకులో ఉన్న శ్రమలో కొంత భాగానికే సొమ్ము చెల్లించబడుతుంది. రెండవ భాగానికి చెల్లించబడదు. అందుచేత, పెట్టుబడిదారుడు కార్మికుడు ఉత్పత్తి చేసిన సరుకును దాని విలువ మేరకు అమ్మడంవల్ల, అంటే అందులో మొత్తం శ్రమ అంతా వుండడంవల్ల అతడు దానిని లాభసాటిగానే అమ్మగలడు. కార్మికుని శ్రమకు సమానమైన ప్రతిఫలాన్ని యిచ్చినదాన్నేగాక, తనకు ఖర్చులేకుండ వచ్చిన దానిని (అదనపు విలువను) కూడా అతను అమ్ముకుంటాడు. ఆ సరుకును ఉత్పత్తి చేయడానికి పెట్టుబడిదారునికైన ఖర్చువేరు, దాని అసలు ధర వేరు. అందుచేత వర్తకపు సరుకులను వాటి అసలు విలువకు మించి అమ్మడంద్వారా గాక, అసలు విలువలకే అమ్మడం ద్వారా మామూలు లాభాలు, సగటు లాభాలు సమకూరుతాయి. ఈ విధంగా పెట్టుబడిదారులకు లాభం, సరుకులను అమ్మేక్రమంలో గాక వాటిని తయారుచేసే క్రమంలో వస్తుంది.

## 20. అదనపు శ్రమను పెంచడానికి పెట్టుబడిదారుడు ఏయే పద్ధతులు అవలంబిస్తాడు ?

అదనపు శ్రమను పెంచడానికి పెట్టుబడిదారుడు ఈ క్రింది పద్ధతులను అవలంబిస్తాడు:

1) పనిదినాన్ని పొడిగించడం ద్వారా అదనపు శ్రమను పెంచడం.

2) అవసర శ్రమను తగ్గించడం ద్వారా అదనపు శ్రమను పెంచడం. దీని కొరకు కార్మికుడు ఉపయోగించే వస్తువులను ఆ ఉత్పత్తి వస్తువుల ఉత్పత్తి కొరకు వినియోగించే ఉత్పత్తి సాధనాలను ఉత్పత్తి చేసే శాఖలలో శ్రమ ఉత్పాదక శక్తిని పెంచుతాడు.

3) శ్రమ తీవ్రతను పెంచడం ద్వారా అదనపు శ్రమను పెంచడం, దీని కొరకు యాంత్రికీకరణను, స్వయంచలనాన్ని, ఉత్పత్తిని వ్యవస్థీకరించే కొత్త పద్ధతులను, ఆధునిక వేతన రూపాలను పెంచడం ద్వారా శ్రమ తీవ్రతను పెంచుతాడు.

వీటి వలన కార్మికుల మీద హానికరమైన ఫలితాలను కలిగిస్తుంది. వాళ్ళ ఆరోగ్యాన్ని క్షీణింప జేస్తుంది. పారిశ్రామిక దుర్ఘటనలు, వృత్తి జాడ్యాలు ఎక్కువ కావడానికి కారణమౌతుంది. కార్మికులను పనికి అయోగ్యులను జేస్తుంది. అకాలవృద్ధాప్యానికీ, అకాల మరణానికీ దారి తీస్తుంది.



1000 మంది కార్మికుల చేత పని చేయించుకొని మరో లక్ష రూ॥లనూ సంపాదించవచ్చు. ఇందుకుగాను అదనంగా పెట్టుబడి కావాలి.

## 25. "పెట్టుబడి" ఎన్ని భాగాలు ? అవి ఏవి ?

"పెట్టుబడి" (Capital) : పెట్టుబడి అంటే పెట్టుబడిదార్ల చేతులలో సాంద్రీకరించబడి, శ్రమశక్తిని దోచుకోవడం ద్వారా అదనపు విలువను ఉత్పత్తి చేయడానికి ఉపయోగింపబడే విలువ. కనుక, అది పెట్టుబడిదార్ల వర్గానికి కార్మిక వర్గానికి మధ్యగల ఉత్పత్తి సంబంధాలను వ్యక్తం చేస్తుంది. అలాంటి సంబంధాలు లేకుండా పెట్టుబడి అదనపు విలువను తేలేదు. సమాజం యెల్లప్పుడు పెట్టుబడిదారీ వర్గంగానూ, కార్మిక వర్గంగానూ విభజింపబడి వుండలేదు. కనుక, దోపిడి రూపంగా అదనపు విలువ అనేది ఎల్లప్పుడూలేదు. పెట్టుబడీ, అదనపు విలువ పెట్టుబడిదారీ వ్యవస్థకు మాత్రమే విలక్షణమైన చారిత్రక ధాతువులు.

"పెట్టుబడి"లోని వివిధ భాగాలు విలువ ఏర్పడడంలోనూ, పెరగడంలోనూ, వేరు వేరు పాత్రలు నిర్వహిస్తాయి. ఉత్పత్తిలో పెట్టబడిన ప్రతి పెట్టుబడీ రెండు భాగాలు వుంటుంది.

1. స్థిర పెట్టుబడి
2. అస్థిర పెట్టుబడి

## 26. స్థిర పెట్టుబడి, అస్థిర పెట్టుబడి - వీటి క్రిందికి ఏ యే భాగాలు వస్తాయి ?

<u>స్థిర పెట్టుబడి</u> : స్థిర పెట్టుబడితో పెట్టుబడిదారుడు ఉత్పత్తి సాధనాలను (యంత్రాలను, ముడి, తదితర పదార్థాలనూ) అనగా ఉత్పత్తిలో పాదార్థిక అంశాలను కొంటాడు.

<u>అస్థిర పెట్టుబడి</u> : అస్థిర పెట్టుబడితో పెట్టుబడిదారుడు శ్రమశక్తిని, అనగా ఉత్పత్తిలోని వ్యక్తిగత (మానవ) అంశాన్ని కొంటాడు.

ఉత్పత్తి జరగడానికి ఈ రెండు అంశాలు కావాలి. వాటిమధ్య చర్య ప్రతి చర్యలు జరగాలి.

రేటును హెచ్చింప జూస్తున్నారు. ఆధునిక పెట్టుబడిదారీ వ్యవస్థలో యాంత్రీకరణను (Machanisation), స్వయంచలనాన్నీ (Automation),వుత్పత్తిని వ్యవస్థీకరించే కొత్త పద్ధతులనూ, ఆధునిక రూపాలను వినియోగించడం ద్వారా శ్రమ తీవ్రతను పెంచడానికి గుత్త పెట్టుబడికి చాలా ఎక్కువ అవకాశాలు వున్నాయి. శ్రమ తీవ్రతాభివృద్ధి మొత్తం శ్రమ పరిమాణంలో అవసరశ్రమ భాగాన్ని తగ్గించి, అదనపు శ్రమ భాగాన్ని పెంచుతుంది గనుక, దీని ఫలితం "సాపేక్ష అదనపు విలువ" వుత్పత్తి ద్వారా కలిగే ఫలితం లాంటిదే. కాని, పని దినాన్ని ప్రచ్ఛన్నంగా పెంచే పద్ధతిగా శ్రమ తీవ్రతాభివృద్ధి అంటే "పరమ అదనపు విలువ" వుత్పత్తే.

5) కార్ఖానా ఉత్పత్తి (Factory production)లో ఒక లేక పలు వుత్పత్తి చర్యలలో ప్రత్యేక కృషి (specialisation) చేసే కార్మికుల మధ్య శ్రమ విభజన (Division of labour) ఉంటుంది. ప్రత్యేక కృషి శ్రమ ఉత్పాదక శక్తిని పెంచింది. కార్ఖానా ఉత్పత్తిలో అమ్మకానికి ఉద్దేశింప బడే పూర్తి చేయబడిన వస్తువు యిక ఎంత మాత్రమూ ఒకే కార్మికుని చేత ఉత్పత్తి కావడం లేదు. కనుక, పెట్టుబడిదారుని క్రింద అతని పరాధీనత ఎక్కువై, మరింత స్థిర పడింది.

ఫ్యాక్టరీ ఉత్పత్తికి జరిగిన పరివర్తనతో శ్రమమీద దోపిడి తీవ్రంగా పెరిగింది. కార్మిక వర్గపు స్థితి క్షీణించింది. యంత్రాలు శరీర శ్రమను తొలగించడంతో శ్రామికుల రిజర్వు సైన్యం సృష్టింపబడి, తద్వారా నిరుద్యోగం యేర్పడింది. పెట్టుబడి దారులు స్త్రీల శ్రమనూ, పిల్లల శ్రమనూ, విస్తృత ప్రమాణంలో వినియోగింప సాగినారు. దీనితో శ్రమశక్తి విలువ పడిపోయింది. శ్రమ తీవ్రతా, శ్రమ ఉత్పాదక శక్తి పెరిగినాయి. పెట్టుబడిదారీ పరిస్థితులలో యివి పెరగడమంటే, దోపిడీ తీవ్రం కావడం.

6) పెట్టుబడిదారుడు తన పెట్టుబడిని పెంచుకొని అదనపు విలువని పెంచి లాభాలను సంపాదించవచ్చు.

ఉదా : ఒక ఫ్యాక్టరీలో 1000 మంది కార్మికుల చేత పని చేయించడం ద్వారా 1 లక్ష రూ॥లు లాభం వచ్చిందనుకుందాం. అతడే మరో ఫాక్టరీ పెట్టి మరో



## 21. "దోపిడి" అంటే ఏమిటి ?

కార్మికులకు సొంత ఉత్పత్తి సాధనాలు లేవు గనుక, వాళ్ళు తమ శ్రమశక్తిని పెట్టుబడిదారునికి అమ్ముకోవలసి వస్తుంది. కార్మికుడు తన శ్రమశక్తి విలువను పునరుత్పత్తి చేయడాని కవసరమైనంతకంటె ఎక్కువ కాలం పని చేస్తాడు కనుక, అదనపు విలువ ఏర్పడుతుంది. ఈ అదనపు విలువను పెట్టుబడిదారుడు సొంత పరుచుకొంటాడు. ఈ విధంగా కార్మికుడు సృష్టించిన అదనపు విలువను పెట్టుబడి దారుడు సొంతపరచుకోవడాన్ని పెట్టుబడిదారుడు కార్మికుల్ని చేసే "దోపిడి" అంటారు.

## 22. అదనపు శ్రమను పెట్టుబడి దోచుకోవటం ఎప్పుడు రద్దవు తుంది ?

పెట్టుబడి (Capital) : పెట్టుబడి అంటే పెట్టుబడిదార్ల చేతులలో సాంద్రీక రించబడి, అదనపు శ్రమను దోచుకోవడం ద్వారా అదనపు విలువను ఉత్పత్తి చేయ డానికి వుపయోగించబడే విలువ.

కావున పెట్టుబడి అనేది, ధనమూ, ఉత్పత్తి సాధనాలు, జీవనాధారాలు గల పెట్టుబడిదార్ల వర్గానికి, వుత్పత్తి సాధనాలు, జీవనాధారాలు లేక, అందువలన తమ శ్రమశక్తిని పెట్టుబడివార్లకు అమ్ముకోక తప్పని కార్మిక వర్గానికి మధ్యగల వుత్పత్తి సంబంధాలను వ్యక్తం చేస్తుంది. అలాంటి సంబంధాలు లేకుండా పెట్టుబడి అదనపు శ్రమను దోచుకోవడం జరుగదు. అలాంటి సంబంధాలు సోషలిస్టు సమాజంలో రద్దు అవుతాయి. కావున సోషలిస్టు సమాజంలో అదనపు శ్రమను పెట్టుబడి దోచుకోవడం రద్దు అవుతుంది. సోషలిస్టు సమాజంలో వుత్పత్తి సాధనాల సొంత స్వామ్యం రద్దు చేయబడి, దాని స్థానంలో సామాజిక స్వామ్యాన్ని పెట్టడం జరుగుతుంది.

## 23. కార్మికుడు తెలిసి గూడా పెట్టుబడిదారునకు అదనపు శ్రమను ఎందుకు చేస్తున్నాడు ?

కార్మికుడు వ్యక్తిగతంగా పరాధీనుడు కాదు, స్వతంత్రుడు. కాని, కార్మికులకు సొంత వుత్పత్తి సాధనాలు లేవు. అవి పెట్టుబడిదారుని ఆధీనంలో వున్నాయి. కనుక కార్మికుడు తన శ్రమశక్తిని పెట్టుబడి దారునికి జీవనాధారం గూర్చి అమ్ముకోవలసి వస్తుంది. సారభూతంగా కార్మికుని శ్రమ నిర్బంధ శ్రమ. ఆ నిర్బంధం ఆర్థికమే

అయినప్పటికీ, కావున పెట్టుబడిదారీ సమాజంలో కార్మికుడు తెలిసి గూడా పెట్టుబడిదారునకు అదనపు శ్రమను చేస్తున్నాడు.

ఈ పరిస్థితి సోషలిస్టు సమాజంలో రద్దు అవుతుంది. సోషలిస్టు సమాజంలో వుత్పత్తి సాధనాల సొంత స్వామ్యం రద్దు చేయబడి, దాని స్థానంలో సామాజిక స్వామ్యాన్ని పెట్టడం జరుగుతుంది.

## 24. అదనపు విలువ పెంచడానికి పెట్టుబడిదారుడు ఏయే పద్ధతులను అవలంబిస్తాడు?

1) పని దినాన్ని పొడిగించడం వల్ల అదనపు విలువ పెంచబడుతుంది. పని దినాన్ని పొడిగించడం వల్ల వుత్పత్తి అయే అదనపు విలువను పరమ అదనపు విలువ అంటారు.

ఉదా : మనిషికి 12 రూ॥ల వంతున వున్న దినసరి శ్రమశక్తి విలువను పునరుత్పత్తి చేయడానికి 4 గం॥లు అవసరమని అనుకొందాం. 8గం॥ల పనిదినంలో 4గం॥లు అదనపు కాలం, కనుక,

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{4 గం॥ల అదనపు శ్రమ కాలం}}{\text{4 గం॥ల అవసర శ్రమ కాలం}} = 100\%$$

పెట్టుబడిదారుడు కార్మికునితో రోజుకు 10 గం॥లు పని చేయించ గలిగితే,

$$\text{అదనపు విలువ రేటు} = \frac{\text{6 గం॥ల అదనపు శ్రమ కాలం}}{\text{4 గం॥ల అవసర శ్రమ కాలం}} = 150\%$$

పని దినాన్ని పొడిగించడం ద్వారా పరమ అదనపు విలువలు పొందే అవకాశాలు పరిమితమైనవి. ఎందుకంటే పెట్టుబడిదారులు పని దినాన్ని గరిష్ఠంగా పొడిగించడానికి ప్రయత్నించగా, కార్మిక వర్గం తక్కువ పని గం॥ల కొరకు పోరాడుతుంది.

2) అవసరశ్రమ కాలాన్ని తగ్గించి, అదనపు కాలాన్ని పెంచడం ద్వారా పెట్టుబడిదారుడు కార్మికుల మీద దోపిడి పెంచగలడు. అవసరశ్రమ కాలాన్ని తగ్గించి, అదనపు శ్రమ కాలాన్ని పొడిగించిన ఫలితంగా సృష్టింపబడే అదనపు విలువను సాపేక్ష అదనపు విలువ అంటారు.



అవసర శ్రమ కాలం శ్రమశక్తి యొక్క విలువచేత నిర్ణయించ బడుతుంది. అందువల్ల శ్రమశక్తి విలువను తగ్గించడం ద్వారా మాత్రమే అది తగ్గింపబడగలదు. కార్మికుడు తన శ్రమశక్తి పునరుత్పత్తి కొరకు వినియోగించే సరుకుల ఖరీదు చేత శ్రమ శక్తి విలువ ఏర్పడుతుంది. ఈ సరుకుల ఖరీదు, సామాజిక శ్రమ వుత్పాదక శక్తికి విలోమానిష్పత్తిలో వుంటుంది. కనుక, శ్రమ శక్తి విలువను తగ్గించడానికి, కార్మిక వర్గం వుపయోగించే వస్తువులను, ఆ వస్తువుల వుత్పత్తి కొరకు వినియోగించే వుత్పత్తి సాధనాలనూ, ఇతర వుత్పత్తి సాధనాలను వుత్పత్తి చేసే శాఖలలో శ్రమ వుత్పాదక శక్తి పెరగాలి. ఆ విధంగా, సాపేక్ష అదనపు విలువ శ్రమవుత్పాదక శక్తి పెరుగుదల మీద ఆధారపడుతుంది.

ఉదా : పది గంటల పని దినము వుందనీ, దానిలో 5గం॥లు అవసర శ్రమ కాలం అనీ, తక్కిన 5గం॥లు అదనపు శ్రమ కాలం అనీ అనుకుందాం. యిక్కడ అదనపు విలువరేటు 100 శాతంగా వుంటుంది. యిప్పుడు మనం సామాజిక శ్రమ వుత్పత్తి శక్తి పెరగడం ద్వారా అవసర శ్రమ కాలంలో ఒక గంట తగ్గిపోయిందని (అది నాలుగు గంటలకు తగ్గిందని) అనుకుంటే అదనపు విలువ రేటు $= \frac{6}{4} \times 100$ అవుతుంది. అనగా 150 శాతం

3) భిన్న పరిశ్రమలలోనూ, భిన్న పెట్టుబడిదారీ సంస్థలలోనూ శ్రమ వుత్పాదక శక్తి అసమంగా పెరుగుతుంది. తన సంస్థలో యితర సంస్థల స్థాయిని మించి శ్రమ వుత్పాదక శక్తిని పెంచగలిగే పెట్టుబడిదారుడు, యితర పెట్టుబడిదారులు పొందే అదనపు విలువగాక, అధిక అదనపు విలువను పొందుతాడు. అధిక అదనపు విలువ యొక్క మూలం ఏమిటంటే, సామాజిక శ్రమ యొక్క సగటు వుత్పాదక శక్తిని మించిన శ్రమ వుత్పాదక శక్తిగల సంస్థలలో కార్మికుల శ్రమ, ప్రతి యూనిట్ కాలంలోనూ, ఎక్కువ విలువను సృష్టించేది.

అధిక అదనపు విలువను పొందే ప్రయత్నంలో పెట్టుబడిదారులు తమ యంత్రాలను మెరుగు పరుచుకొంటారు. మరింత హేతుబద్ధమైన కొత్త వుత్పత్తి వ్యవస్థీకరణను ప్రవేశపెట్టుతారు. "అధిక అదనపు విలువ" పెట్టుబడిదారీ వ్యవస్థలో సాంకేతిక ప్రగతికి చోదక శక్తి.

4) పెట్టుబడిదారులు శ్రమ తీవ్రతను పెంచడం ద్వారా అదనపు విలువ

2. సామాజికోత్పత్తి × వ్యక్తిగతానుభవం
3. గ్రామాలు × పట్టణాలు
4. శారీరక శ్రమ × మానసిక శ్రమ
5. పెట్టుబడిదారుల మధ్య
6. వుత్పత్తి సాధనం × వుత్పత్తిదారుడు
7. వుత్పత్తి శక్తులు × వుత్పత్తి సంబంధాలు
8. High organic Capital × Low organic Capital
   (పెట్టుబడి యొక్క ఘన అంగ నిర్మాణం) (పెట్టుబడి యొక్క అల్ప అంగ నిర్మాణం)
9. సంపదల పెరుగుదల × దారిద్ర్యం పెరుగుదల
10. యంత్రాల అభివృద్ధి × నిరుద్యోగం - మొదలయినవి.

పై వైరుధ్యాలలో పెట్టుబడిదారునకు, కార్మికునకు మధ్యగల వైరుధ్యం ప్రధాన వైరుధ్యం.

## 44. పై వైరుధ్యాలను ఎలా పరిష్కరించ గలం?

ఆర్థిక సంక్షోభాల మూలంగా పెట్టుబడిదారీ విధానంలో వుండే వైరుధ్యాలన్నీ బయటపడి తీవ్రమౌతాయి. దాని నాశనం తప్పకుండా వస్తుంది. అయితే దానంతటదే వస్తుందనుకోటం పొరపాటు. పెట్టుబడిదారీ వ్యవస్థ కార్మికులకు ప్రసాదించేది కష్టాలు, బాధలు, కన్నీళ్ళు, దుర్భర దారిద్ర్యం. అందుకనే శ్రామిక వర్గం పెట్టుబడిదారీ వర్గానికి ఎదురు తిరిగి పోరాడుతారు. సంఘటిత శక్తితో పోరాడి, విప్లవం ద్వారా తమ సంకెళ్ళను త్రెంచుకొని పెట్టుబడిదారీ వర్గాన్ని నాశనం చేసి, దోపిడీ లేని సోషలిస్టు సమాజాన్ని స్థాపించుకొంటారు. శ్రామిక వర్గం యొక్క త్యాగాల వల్లనే, విప్లవ పోరాటాల ఫలితంగానే పెట్టుబడిదారీ వ్యవస్థ దోపిడి, దాస్యం, దౌర్జన్యం నశింప జేసి దోపిడీ లేని సోషలిస్టు సమాజాన్ని స్థాపించడం జరుగుతుంది.

అందువలన, పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలన్నీ సోషలిస్టు విప్లవం ద్వారా మాత్రమే పరిష్కరించగలం.



రైతులు తమ ఉపయోగం నిమిత్తం, భూస్వాములకు చెల్లించడం కోసం ధాన్యం, బట్టలు, యితర వస్తువులు ఉత్పత్తి చేసేవారు. ఇవి పోగా మిగిలితే (అదనంగా) తమ సరుకును యితర ప్రాంతాల వారు యిచ్చే సరుకుతో మార్పిడి చేసుకునేవారు. కానీ ఉత్పత్తి ప్రధానంగా స్థానికావసరాల కోసమే జరిగేది. పండించే రైతుల కోసం, పెత్తనం చేస్తున్న ప్రభువుకు మక్తా చెల్లించడం కోసం మాత్రమే ఉత్పత్తి జరిగేది.

<u>పెట్టుబడివారీ విధానం</u> : ఫ్యూడల్ సమాజ విచ్ఛిత్తి జరిగేప్పుడు రూపుదాల్చిన చారిత్రిక పరిస్థితులలో సరళమైన సరుకు ఉత్పత్తి అప్రయత్నంగా పెట్టుబడిదారీ సరుకు ఉత్పత్తిగా రూపాంతరం చెంది ప్రబలమైందిగా అయింది. ఈ అభివృద్ధి ఎలా సాధ్యమయిందంటే సరళమైన సరకు ఉత్పత్తి, పెట్టుబడిదారీ ఉత్పత్తి సార భూతంగా ఒకే రకానికి చెందినది. గనుక, అనగా రెండూ ఉత్పత్తి సాధనాల సొంత స్వామ్యం మీద ఆధారపడినట్టివి గనుక.

ఈ రూపాంతరీకరణ ఉత్పత్తి సంబంధాల సారాన్ని మౌలికంగా మార్చింది. సరళమైన సరుకు ఉత్పత్తి, ఉత్పత్తి సాధనాల సొంతదారుని సొంత శ్రమమీద ఆధారపడగా, పెట్టుబడిదారీ ఉత్పత్తి ఇతరశ్రమను కూలీ శ్రామికుని పనిని దోపిడీ చేయడంమీద ఆధారపడుతుంది. పెట్టుబడిదారీ సమాజంలో లాభం కోసం, (సరుకుల మారకం కోసం) ఉత్పత్తి చేసే విధానం క్రమంగా అమలులోకి వచ్చింది. ఇది పెట్టుబడిదారీ విధానానికి ముఖ్యమైన గుర్తు. కార్మికులు తయారు చేసే సరుకులు వారి ఉపయోగంకోసం కాదు. లేకపోతే తమ యజమానుల వ్యక్తిగత ఉపయోగ నిమిత్తమూ కాదు. పెట్టుబడిదారుడు అమ్మి లాభం తీయడం కోసం ఉత్పత్తి జరుగుతుంది.

ఉత్పత్తి సాధనాల సొంత స్వామ్యం మీద ఆధారపడిన సరుకు ఉత్పత్తిలో ఉత్పత్తి సంబంధాలు ఆయా మనుషుల మధ్య సంబంధాలుగా కాక, వాళ్ళ శ్రమ యొక్క ఉత్పాదితాల మధ్య, సరుకుల మధ్య సంబంధాలుగా కన్పడతాయి. సరుకుల సంబంధాల్ని ప్రత్యక్ష సంబంధాలుగానూ, వాటి ఉత్పత్తి దారుల సంబంధాల్ని పరోక్ష (చాటు) సంబంధాలుగానూ మార్చి వేస్తుంది. సరుకు, శ్రమ యొక్క ఉత్పాదితం, మనుషుల ఉత్పత్తి సంబంధాల వాహిక అవుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ ఉత్పత్తి యొక్క సరుకు రూపాన్ని నిలిపి వుంచుతుంది. కనుక, ఉత్పత్తి సంబంధాల ఈ

వ్యక్తీకరణ పెట్టుబడిదారీ సమాజానికి కూడా విలక్షణంగా వుంటుంది. సరుకు మారకం "బూర్జువా (సరుకు) సమాజపు అత్యంత సాధారణమైన, మౌలికమైన, అత్యంత సామాన్యమైన దైనందిన సంబంధం" అని లెనిన్ చెప్పినాడు.

"బూర్జువా సమాజంలో శ్రమ ఉత్పాదితం యొక్క సరుకు రూపం 'ఆర్థిక కణ రూపం' అనీ సరుకు అనేది పెట్టుబడిదారీ సంపద యొక్క సారాంశమ"నీ మార్క్స్ చెప్పినాడు.

మారకం కోసమే సరుకుల్ని వుత్పత్తి చేసే ఉత్పత్తి విధానం పెట్టుబడిదారీ వుత్పత్తి విధానానికి పిండరూపం, సింపుల్ (సామాన్యమైన) రూపం.

పెట్టుబడిదారీ విధానంలో సప్లయి - డిమాండులను బట్టి సరుకుల ధరలు నిర్ణయించబడుతాయి. అందుచే ధరలు సరుకుల ఉత్పత్తిని రెగ్యులేట్ చేస్తాయి. (అనగా ఎక్కువ తయారు చేయాలా? తగ్గించాలా అనే విషయం ధరలను బట్టి నిర్ణయించబడుతుంది). సరుకుల ఉత్పత్తి ప్రజల అవసరాలకు అనుగుణంగా జరగదు; ఒక ప్లాను ప్రకారం జరగదు. దీని వలన ఉత్పత్తి విధానంలో అరాచకం తప్పదు. ఫలితమేమంటే ఒకవైపున అధికోత్పత్తి మరొకవైపున సరుకుల ఖరీదు అధికం.

సోషలిస్టు సమాజం: సోషలిస్టు సమాజం నిర్మించడానికి మొదటి మెట్టుగా ఉత్పత్తి చేయబడిన సరుకును సమాజానికి యిచ్చివేయాలి. అనగా పెట్టుబడిదారీ సమాజంలో వ్యక్తుల ఆస్తిగా నున్న ఉత్పత్తి సాధనాలు సమాజం యొక్క సమిష్టి ఆస్తి కావాలి.

సోషలిస్టు సమాజంలో లాభము కొరకు సరుకుల ఉత్పత్తి జరగదు. ప్రజోపయోగం కోసం ఉత్పత్తి చేస్తారు. ప్రజల అవసరాల ప్రకారం ప్లాను ప్రకారం ఉత్పత్తి జరుగుతుంది.

సోషలిస్టు సమాజంలో పంపకం చేయడానికి మాత్రమే ధరలు ఉపయోగింపబడుతాయి. ఉత్పత్తి అయ్యే సరుకును ప్రజలకు అందజేయడానికి ధరలు నిర్ణయించబడుతాయి.

ఈ సమాజంలో మానవ సంబంధాలు-సరుకుల ద్వారా ఏర్పడే సామాజిక సంబంధాలుగా గాక (విలువ సంబంధాలుగా గాక) వస్తువుల ద్వారా ఏర్పడే సామాజిక సంబంధాలుగా (శ్రమ సంబంధాలుగా) మాత్రమే మానవులందరికీ తెల్సి వుంటాయి.



సృష్టింపబడుతుంది. ఈ విధంగా లాభాపేక్షతో పరిశ్రమలు వృద్ధి అయిన కొలదీ, లాభం రేటు తగ్గుతూ, చివరకు మొత్తం లాభం లేకుండా పోతుంది.

ఉదా : లక్షరూపాయల పెట్టుబడి వున్నప్పుడు పెట్టుబడిదారునికి 20 వేలు లాభం వచ్చింది. అనగా లాభపురేటు 20%. మరొక 4సం॥ల తరువాత పెట్టుబడిని 4 లక్షలకు పెంచాడు. ఇందులో $3\frac{1}{2}$ లక్షలు యంత్ర సామగ్రి, ముడి సరుకుల కొరకు, 50 వేలు జీతాల కొరకు ఖర్చు చేశాడు. అనగా స్థిరమైన పెట్టుబడికి $3\frac{1}{2}$ లక్షలు, అస్థిర పెట్టుబడికి 50 వేలు పెట్టుబడి పెట్టాడు. ఇప్పుడు అతనికి వచ్చే అదనపు విలువ ఎంత ?

ఇంతకు ముందులాగ లక్షకు 20 వేలు కాక, 4 లక్షల పెట్టుబడికి కలిసి 50 వేలు మాత్రమే వస్తుంది. అనగా లాభం రేటు 20% గాక $12\frac{1}{2}$% మాత్రమే. ఈ విధంగా లాభాలరేటు తగ్గింది. కాబట్టి యీ పరిస్థితులలో యిక పరిశ్రమాభివృద్ధి చేయుట పెట్టుబడిదారునికి లాభదాయకం కాదు.

## 42. ఘన అంగ నిర్మాణం (High organic Capital), అల్పాంగ నిర్మాణం (Low organic Capital) అంటే ఏమిటి ?

ప్రతి పరిశ్రమలోని పెట్టుబడిలోనూ రెండు భాగాలు వుంటాయని తెలుసుకున్నాం. ఒకటి స్థిర పెట్టుబడి. భవనాలు, ముడిసరుకులు, యంత్రాలు అన్నీ ఈ విభాగం క్రిందికి వస్తాయి. రెండోది నూతన విలువను సృష్టించే శ్రమశక్తిపై వెచ్చించే భాగం. అంటే కార్మికులకిచ్చే జీతాలకు చెందిన భాగం. దీన్నే అస్థిర పెట్టుబడి అంటారు. ఉత్పత్తిలో కేంద్రీకరణ హెచ్చడమంటే యంత్రాలపై పెట్టుబడి హెచ్చడమే. అంటే స్థిర పెట్టుబడి మొత్తం హెచ్చడమే. దీన్నే పెట్టుబడి యొక్క ఘనాంగ నిర్మాణమనీ (హై ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్ కేపిటల్), కార్మికుల జీతాలపై పెట్టే పెట్టుబడిని అల్పాంగ లేదా హీనాంగ నిర్మాణమనీ (లో ఆర్గానిక్ కాంపోజిషన్ ఆఫ్ కేపిటల్) అంటారు.

## 43. పెట్టుబడిదారీ విధానంలో నున్న వైరుధ్యము లేవి ? వానిలో ప్రధానమైనది ఏది ?

పెట్టుబడిదారీ విధానంలో ఈ క్రింది వైరుధ్యాలుంటాయి:

1. పెట్టుబడిదారుడు × కార్మికుడు

అనబడుతుంది. స్థిర పెట్టుబడినీ, అస్థిర పెట్టుబడినీ వుత్పత్తి ఖర్చులు అనే ధాతువుగా కలిపడమూ, అదనపు విలువను "లాభం"గా రూపాంతరీకరించడమూ కార్మికులపై దోపిడీని మరుగు పరచడానికి తోడ్పడతాయి.

లాభం రేటు : ఏడాదిలో వచ్చిన అదనపు విలువకు మొత్తం పెట్టబడిన పెట్టుబడితో గల నిష్పత్తిని శాతంగా వ్యక్తంచేస్తే లాభం రేటు వస్తుంది.

$$\text{లాభం రేటు} : \frac{\text{ఏడాదిలోని అదనపు విలువ}}{\text{పెట్టుబడి}} \times 100 = 100\%$$

మొత్తం సాలుసరి లాభాన్ని, దాని రేటునుబట్టి పెట్టుబడిదారుడు తన పెట్టుబడిని పెట్టడం వుపయోగకరమా లేదా అని నిర్ణయించుకొంటాడు. లాభం రేటును "మార్క్స్" పెట్టుబడిదారీ ఉత్పత్తి కి చోదక శక్తి అన్నాడు.

లాభం రేటు పడిపోయే ధోరణితోపాటు లాభాల మొత్తం పెరుగుతుంది. దీనికి పెట్టుబడి సంచయానాన్ని త్వరపరచి, వుత్పత్తిని మరింత పెంచే ధోరణి వుంది. కానీ లాభం రేటు తగ్గడంవలనా, అపారమైన సరుకుల మొత్తాన్ని అమ్మవలసిన అవసరం వున్నందువలనా సంచయనానికి పెద్ద అడ్డంకులు ఎదురౌతాయి.

**పెట్టుబడియొక్క అంగనిర్మాణానికీ, లాభపు రేటుకూ గల సంబంధం :**

సరుకుల విలువకు అమ్మబడినప్పుడు, ప్రతి పరిశ్రమలోను మొత్తం పెట్టుబడి మీద వచ్చే లాభం రేటు పెటుబడి యొక్క అంగనిర్మాణం (సజీవ అంగనిర్మాణం) చేత ప్రభావిత మౌతుంది.

ఒక పరిశ్రమలోని పెట్టుబడి యొక్క సజీవ అంగ నిర్మాణము (అనగా స్థిర పెట్టుబడికీ, అస్థిర పెట్టుబడికి మధ్య గల నిష్పత్తి లేక పెట్టుబడి యొక్క సాంకేతిక స్థాయిని ప్రతిబింబించేది) ఎక్కువగా వుండే కొద్దీ లాభం రేటు తక్కువగా వుంటుంది.

ఎక్కువ లాభాలను సంపాయించాలనే ఆశకొద్దే పెట్టుబడిదారుడు పరిశ్రమలను అభివృద్ధి గావిస్తూ, అధికోత్పత్తి గావిస్తున్న కొలదీ, అందుకు వ్యతిరేకమైన ఫలితాలు కలుగుతుంటాయి. పారిశ్రామికాభివృద్ధి హెచ్చిన కొలదీ, పెట్టుబడిలో ఎక్కువ భాగం యంత్రాల రూపంలో వుండి తక్కువ భాగం మాత్రమే కార్మికులకు ఇవ్వబడుటచే అనగా అస్థిరమైన పెట్టుబడి రూపంలో వుండుటచే, తక్కువ అదనపు విలువయే



**34. "కమ్యూనిస్టు సమాజంలో సరుకు యొక్క స్వభావం రద్దవుతుంది" వివరించుము.**

కమ్యూనిస్టు సమాజం ఏర్పడుటకు ముందు సోషలిస్టు సమాజం ఏర్పడాలి. సోషలిజం ప్రథమదశ. ఈ దశలో ఉత్పత్తి సాధనాలు ప్రజల చేతిలో వుంటాయి. అందుచే మనిషిని మనిషి దోచుకోవడం వుండదు. ప్లాను ప్రకారం ప్రజల ఉపయోగం నిమిత్తం ఉత్పత్తి జరుగుతుంది. కాని దేశం యొక్క ఉత్పత్తి ప్రతి ఒక్కరి అవసరాలను తీర్చేంతగా పెంపొందలేదు.

కమ్యూనిజం ఇంకా ఉన్నతమైన దశ. ఉత్పత్తి పెంపొంది ప్రజలందరి అవసరాలకు సరిపోయినంత వస్తుసముదాయం ఉంటుంది. ఇంతటితో చాలదు. కార్మిక వర్గం అధికారం స్వీకరించి సోషలిస్టు నిర్మాణం ప్రారంభించాక ప్రజల దృక్పథం మారుతుంది. వారి వ్యక్తిగత దృక్పథం పోయి సమిష్టి జీవితానికి అలవాటు పడుతారు. క్రమంగా మొత్తంగా సమాజ క్షేమాన్ని మనస్సులో వుంచుకునే సామాజిక దృక్పథం అలవాటు అవుతుంది. సోషలిస్టు పద్ధతిలో ఉత్పత్తి, పంపకం జరుగుతున్నప్పుడు ఇతర దేశాలను జయించడం వల్ల లాభం పొందరు. కాబట్టి యుద్ధాలకు దిగరు. వర్గ విభజన కలహాలు అంతమవుతాయి. ఇక్కడనుంచి మానవుడు ప్రకృతితో తన పోరాటం సాగిస్తాడు.

కమ్యూనిస్టు సమాజంలో ఇంకా "సరుకు" (విలువ) ఉన్నప్పటికీ ఆ సరుకుకు (విలువకు) ఉండే నిజమైన అర్ధంఏమిటో గ్రహించలేని స్థితి వుండదు. వేరు వేరు వ్యక్తులందరికీ తనకూ తన ఉత్పత్తికీ వుండే సంబంధం, తనకూ ఇతరుల వుత్పత్తులకు ఉన్న సంబంధం, స్పష్టంగా తెలుస్తూ వుంటుంది. ఎవరి పరిమాణాన్ని బట్టి వారు ఉత్పత్తులను పొందగల్గుతున్నామని తెల్సి (కాన్షియస్‌గా) ఉంటారు. ఈ సమాజంలో సరుకుల ఉత్పత్తికి సంబంధించి, పంపిణీకి సంబంధించి కూడ విషయాలన్నీ తేట తెల్లంగా వుంటాయి.

కావున సరుకు స్వభావాన్ని రద్దు చేయగల్గేది (అనగా విలువను తీసేయగల్గేది) సమిష్టి జీవిత విధానం మాత్రమే. సమిష్టి జీవన విధానం కమ్యూనిస్టు సమాజంలో వుంటుంది కావున కమ్యూనిస్టు సమాజంలో సరుకు యొక్క స్వభావం రద్దు అవుతుంది.

**35. వేతనాలు (Wages) ఎన్ని రకాలు ? ఏ రకం కార్మికునికి లాభదాయకం ?**

(Money) డబ్బు, Kind wages (మామూళ్ళు, షేరలు), Piece - work (కట్టుకూలి), Time wage (కాలం కూలి), గుత్త, బోనస్ మొదలగు రకాల వేతనాలున్నాయి. ఇందులో Money (డబ్బు) రూపాన యిచ్చే వేతనం కార్మికునికి లాభదాయకం.

వీటిలో ప్రతీది తన పద్ధతిలో పెట్టుబడిదారీ దోపిడీని మరుగుపరుస్తుంది. ప్రతీది పెట్టుబడిదారుల చేత (నిర్దిష్ట పరిస్థితుల బట్టి) కార్మికుల మీద దోపిడిని తీవ్రం చేసే సాధనంగా ఉపయోగపడ్తుంది.

**36. నామమాత్రపు వేతనాలు (Nominal wages), నిజమైన వేతనాలు (Real wages) అంటే ఏమిటి ?**

వేతన స్థాయి సమస్య కార్మిక వర్గ అత్యంత ముఖ్యమైన సమస్యలలో ఒకటి. ఆ స్థాయిని నిర్ణయించడానికి నామమాత్రపు వేతనాలకు, నిజమైన వేతనాలకు గల భేదాన్ని చూడాలి.

నామమాత్ర వేతనమనేది కార్మికుడు తను పెట్టుబడిదారునికి అమ్మే శ్రమ శక్తికిగాను పొందే ధనం (డబ్బు).

నిజమైన వేతనం అనేది తన వేతనంతో కార్మికులు కొనగల వస్తువుల, సేవల (Services) మొత్తం.

నిజమైన వేతనాల స్థాయి నామ మాత్ర వేతనాల పరిమాణం మీద, అనుభోగ వస్తువుల, సేవల ధరల మీద ఆధారపడ్తుంది. పెట్టుబడిదారీ సమాజంలో ధరలు నిలకడగా వుండవు. అనేక కారణాల వల్ల, ధనం యొక్క కొనుగోలు శక్తి మారుతూ వుంటుంది. నామమాత్రపు వేతనాలు మారకుండా వున్నప్పటికీ అనుభోగ వస్తువుల, సేవల ధరలు పెరిగితే, నిజమైన వేతనాలు తగ్గుతాయి. వాస్తవంలో, నామ మాత్ర వేతనాలు పెరిగినప్పటికీ, అనుభోగ వస్తువుల, సేవల ధరలు పెరిగితే నిజమైన వేతనాలు పడిపోతాయి. కాబట్టి కార్మికుని వేతనాన్ని చూడాలంటే ఎంత



పెట్టుబడి యొక్క విలువ అంగనిర్మాణం : ఉత్పత్తి సాధనాల విలువకూ, శ్రమశక్తి విలువకూ మధ్యగల సంబంధాన్ని (నిష్పత్తిని) పెట్టుబడి యొక్క విలువ అంగ నిర్మాణం అంటారు. ఇది అదనపు విలువ ఉత్పత్తి పరిస్థితులకూ (అనగా స్థిర పెట్టుబడి పరిమాణానికీ) అదనపు విలువ మూలానికీ (అనగా అస్థిర పెట్టుబడి పరిమాణానికీ) మధ్య గల సంబంధాన్ని తెలుపుతుంది. పెట్టుబడి యొక్క సాంకేతిక అంగనిర్మాణమూ, విలువ అంగనిర్మాణమూ పరస్పరం సన్నిహితంగా ముడిపడి నట్టివి.

పెట్టుబడి యొక్క అంగ నిర్మాణమూ లేక పెట్టుబడి యొక్క సజీవ అంగ నిర్మాణము : స్థిర పెట్టుబడి విలువకూ, అస్థిర పెట్టుబడి విలువకూ మధ్యగల సంబంధాన్ని (నిష్పత్తిని) పెట్టుబడి యొక్క సాంకేతిక నిర్మాణంచేత నిర్ణయింపబడినదాన్ని పెట్టుబడి యొక్క అంగనిర్మాణం లేక పెట్టుబడి యొక్క సజీవ అంగనిర్మాణం అంటారు.

పెట్టుబడి ఉత్పత్తి విస్తరణ వెంట సాధారణంగా పెట్టుబడిదారీ హేతుబద్ధీకరణ (Rationalisation) వుంటుంది. సాంకేతిక పెరుగుదలతో సహా పెట్టుబడిదారీ వ్యవస్థ అభివృద్ధి చెందేకొద్దీ పెట్టుబడి యొక్క సాంకేతిక అంగ నిర్మాణం పెరుగుతుంది. దాని సజీవ అంగ నిర్మాణం కూడా పెరుగుతుంది.

ఉత్పత్తి ఖర్చులూ, లాభము: సరుకుల ఉత్పత్తిమీద ఖర్చు పెట్టబడిన పెట్టుబడిని (వినియోగించిన పెట్టుబడిని) "ఉత్పత్తి ఖర్చులు" అంటారు. పెట్టుబడిదారుడు వీటిని సరుకు ధరతో చేర్చి, సరుకును అమ్మినప్పుడు తిరిగి పొందుతాడు. స్థిర పెట్టుబడికీ, అస్థిర పెట్టుబడికీ మధ్యగల భేదం ఉత్పత్తి ఖర్చుల్లో అదృశ్యమౌతుంది. అనుత్పాదక ఖర్చులూ (అడ్వర్ టైజింగ్, తనిఖీ (Supervision) ఖర్చూ, పరోక్షపన్నులు, అద్దెకూడ) ఉత్పాదక ఖర్చులుగా పెట్టుబడిదారునిచేత పరిగణింపబడుతాయి. కనుక ఉత్పత్తి ఖర్చులు ఏకస్వభావం లేని పెట్టుబడి ఖర్చుల పరంపరచేత ఏర్పడుతాయి.

ఏటాదిలో లభించే అదనపు విలువ ఉత్పత్తి ఖర్చులను మించి ఏర్పడే అదనం. ఇది అస్థిర పెట్టుబడిచేతగాక మొత్తం వినియోగింపబడిన పెట్టుబడిచేత సృష్టింపబడినట్లు కనబడుతుంది. అదనపు విలువ యొక్క రూపాంతరం, మొత్తం వినియోగింపబడిన పెట్టుబడి యొక్క అవధాని ఫలితంగా పరిగణింపబడేది. "లాభం"

కూలికార్మికుల శ్రమ ఏటేటా సృష్టించబడే మొత్తం అదనపు విలువను పెట్టుబడిదారుడు తన సొంత అనుభోగం కొరకు ఖర్చుపెడుతున్నాడని అర్థం.

<u>విస్తృత పునరుత్పత్తి</u> : విస్తృత పునరుత్పత్తి అనేది పెరిగిన ప్రమాణంలో, లేదా విస్తరింపబడిన ప్రమాణంలో ఉత్పత్తి యొక్క పునరుద్ధరణ. అనుభుక్తమైన వాటిని భర్తీ చేయడానికి అవసరమైనంత కంటె ఎక్కువ ఉత్పత్తి సాధనాలు, అనుభోగ వస్తువులు ఉత్పత్తి చేయబడతాయి.

<u>పెట్టుబడి సంచయనం</u> : విస్తృత పునరుత్పత్తిలో, అదనపు విలువలో కొంత భాగం ఉత్పత్తి ప్రమాణాన్ని పెంచడానికి వినియోగింపబడుతుంది. అనగా క్రియాత్మక పెట్టుబడికి కలుపబడుతుంది. అదనపు విలువను ఇలా పెట్టుబడికి కలపడాన్ని, అదనపు విలువ పెట్టుబడిగా రూపాంతరం చెందడాన్ని <u>పెట్టుబడి సంచయనం</u> అంటారు.

సాధ్యమైనంత ఎక్కువ అదనపు విలువను సొంత పరచుకోవడానికి పెట్టుబడిదారులు ఉత్పత్తి యొక్క పెట్టుబడిదారీ హేతుబద్ధీకరణ (Rationalisation) ద్వారా దోపిడీని తీవ్రపరుస్తారు. తమ సంస్థలలోని సాంకేతిక సాధనావళిని మెరుగుపరుస్తారు. కార్మికులతో యింకా ఎక్కువ పని చేయించుకోవడానికి శ్రమ వ్యవస్థీకరణనూ (Labour Organisation) మెరుగుపరుస్తారు. ఇదంతా ఉత్పత్తి విస్తరణ ద్వారా సాధ్యపడుతుంది.

పెట్టుబడి విస్తరించేకొద్దీ దాని రెండు భాగాలు (స్థిరపెట్టుబడి, అస్థిర పెట్టుబడి) ఒక నిష్పత్తిలో పెరగవు. పెట్టుబడి యొక్క సాంకేతిక అంగ నిర్మాణమూ, సజీవ అంగ నిర్మాణమూ మారుతాయి.

<u>పెట్టుబడి యొక్క సాంకేతిక అంగ నిర్మాణం</u> : వినియోగింపబడే మొత్తం ఉత్పత్తి సాధనాలకూ, వాటి వినియోగానికి అవసరమైన మొత్తం కార్మికులకూ మధ్య సంబంధాన్ని (నిష్పత్తిని) పెట్టుబడియొక్క సాంకేతిక అంగనిర్మాణం అంటారు. శ్రమకు లభ్యమయ్యే యంత్రావళిని అది సూచిస్తుంది. ప్రతి కార్మికుడు ఎక్కువ యంత్రాలనూ, పరికరాలనూ, శ్రమసాధనాలనూ ఉపయోగించేకొద్దీ, శ్రమ గ్రహీతలను ఎక్కువగా అతను వాడేకొద్దీ, పెట్టుబడి యొక్క సాంకేతిక అంగ నిర్మాణం ఎక్కువగా వుంటుంది.



డబ్బు అతని చేతిలోనికి వచ్చిందనేది చూడకుండా ఈ వేతనం వల్ల (ఈ డబ్బు వల్ల) ఎన్ని జీవితవసర వస్తువులను, సేవలను కొనగల్గుతాడో చూడాలి.

కార్మిక వర్గం నామమాత్రపు వేతనాలు, నిజమైన వేతనాలు రెండూ పెరగాలని పోరాడుతుంది. కార్మిక వర్గపు ఆర్థిక పోరాటం కార్మికులను దోపిడి నుండి విముక్తి చేయజాలక పోయినప్పటికి, వాళ్ళ ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి కార్మిక వర్గం సంఘటితం గావటం (Organisation) కొరకు, ఐక్యత కొరకు, అది అవసరం. వర్గ పోరాటం లేకుంటే వేతనాలకు, శ్రమ విలువకు మధ్య అంతరం ఎక్కువయ్యేది.

## 37. Kind wages — మామూళ్ళు, మేరలు మొ॥వి ఫ్యూడల్ పద్ధతా ? పెట్టుబడిదారీ పద్ధతా ?

**Kind wages - మామూళ్ళు, మేరలు మొ॥వి ఫ్యూడల్ పద్ధతి.**

## 38. "అధికోత్పత్తి" సంక్షోభం అంటే ఏమిటి ?

పరిశ్రమల్లో రెండు రకాలున్నాయి. <u>మొదటి గ్రూపు</u> వుత్పత్తి సాధనాలు అనగా ముఖ్యంగా యంత్ర సామాగ్రిని తయారుచేసే పరిశ్రమలు. యంత్రాలు సరుకుల ఉత్పత్తికి కావాలి. ఇవి మానవునికు సూటిగా ఉపయోగపడక, వస్తువులను ఉత్పత్తి చేయుటకు ఉపయోగపడుచున్నవి.

<u>రెండవ గ్రూపు</u> జీవితావసర వస్తువులను ఉత్పత్తిచేసే పరిశ్రమలు. ఉదా: బట్టలు, సబ్బులు, చక్కెర, టీ, నూనె మొ॥లగు జీవితావసర వస్తువులను తయారు చేసే పరిశ్రమలు.

జీవితావసర వస్తువులను ఉత్పత్తి చేసే పరిశ్రమల్లో ఎక్కువ లాభాలు వస్తున్నాయనే ఉద్దేశ్యంతో, పెట్టుబడిదారులు ఈ పరిశ్రమలను ఎక్కువగా పెడతారు. ఇందుకు కావలసిన యంత్రసామాగ్రిని ఎక్కువగా కొంటారు. కనుక యంత్రములను ఉత్పత్తిగావించే పరిశ్రమలలో ఎక్కువ పెట్టుబడి పెట్టబడుతుంది. ఎక్కువ యంత్రములు ఉత్పత్తిచేసి, వీటిని నెలకొల్పి ఎక్కువ జీవితావసర వస్తువులను ఉత్పత్తి గావిస్తారు. ఈ విధంగా ఉత్పత్తి పెరుగుతుంది. దీనితో పెట్టుబడిదారులు ఒకరి నొకరు మించాలనే ఉద్దేశ్యంతో, సాంకేతిక పరిజ్ఞానమును గూడా అభివృద్ధి గావిస్తుంటారు. యంత్రముల సంఖ్య పెరిగి, వాటి శక్తి పెరిగి, అదే సమయములో

కార్మికుల సంఖ్య తగ్గుతుంది. సాంకేతికాభివృద్ధి అయిందంటే ఎక్కువ కార్మికుల నుపయోగించడం తగ్గుతుందన్నమాట. అంటే యంత్రాలలో ఎంత వేగంగా, ఎక్కువగా అయితే పెట్టుబడి పెరుగుతుందో, దానికి తగిన నిష్పత్తిలో కార్మికుల సంఖ్య పెరగదు. కాని మొత్తంమీద కార్మికుల సంఖ్య పెరుగుతుంది.

ఈ విధంగా ఉత్పత్తి సాధనములు ఉత్పత్తిచేసే పరిశ్రమలు అభివృద్ధి చెందినవి. వీటిద్వారా జీవితావసర వస్తువులు ఉత్పత్తిగావించే పరిశ్రమలు అభివృద్ధి చెందినవి. ఫలితంగా జీవితావసర వస్తువులు అంతులేకుండా ఉత్పత్తి గావింపబడినవి. కాని జీవితావసర వస్తువులను ఉత్పత్తి గావించుటతోనే సరిపోలేదు. పెట్టుబడిదారులు వీటిని తిరిగి సొమ్ము చేసుకొంటేనేగాని, లాభాలు చేతికిరావు. అనగా అమ్ముకోవాలి. కాని కొనే కార్మిక జనసామాన్యం చేతిలో పూర్వంకన్నా డబ్బు తగ్గిపోయింది. కనుక వారు ఉత్పత్తి అయిన సరుకు నంతటినీ కొనలేరు. కాబట్టి కొంత సరుకు అమ్ముడై కొంత సరుకు మిగిలిపోతుంది. ఇట్లా కొన్ని సంవత్సరములు గడిచేటప్పటికి సరుకుల ఉత్పత్తి విపరీతంగా పెరిగిపోతుంది. కాని కొనేవారి కొనుగోలుశక్తి అంతకంతకూ తగ్గిపోతుంది. కాబట్టి తక్కువ సరుకులు మాత్రమే అమ్ముడై, ఎక్కువభాగం సరుకులు అమ్ముడుపోక మిగిలిపోతాయి. ఇక ఉత్పత్తి చేసినా కొనేవారుండరు. ఈ విధంగా వర్తక కంపెనీలలో అమ్మకంకాని సరుకులు విస్తారంగా పోగుపడడం వలన ఉత్పాదకులకూ (Producers), మార్కెట్‌కూ మధ్యగల సూటిలింకులు భగ్నమై, తత్ఫలితంగా "అధికోత్పత్తి సంక్షోభం" ఏర్పడుతుంది.

అధికోత్పత్తి సంక్షోభం వలన కొన్ని సరుకుల పరిశ్రమలు మూసివేయబడుతాయి. ఫలితంగా కార్మికులు పనిని కోల్పోయి, వారి ఆదాయం యింకా పూర్తిగా పడిపోతుంది. అనగా ఈ సరుకుల అమ్మకం పూర్తిగా నిలబడిపోతుంది. అంతేగాక ఈ పరిశ్రమలకు కావలసిన యంత్రాలనుత్పత్తిచేసే పరిశ్రమలలోని యంత్రాలు కూడా అమ్మకం కాక అవికూడా మూసివేయబడుతాయి. కాని అనర్థం ఇంతటితో ఆగిపోదు. వీటి అనుబంధ పరిశ్రమలకు ఈ అనర్థం వ్యాపించి అన్ని పరిశ్రమలు దెబ్బతింటాయి. కార్మికుల కొనుగోలుశక్తి తగ్గినకొలది సరుకులు అమ్ముడుగాక సరుకులు నిల్వ వుండిపోతాయి. ధరలు విపరీతంగా పడిపోతాయి. అయినా వాటిని కొనుగోలుచేసే శక్తి కార్మికులకుండదు. ఇందువల్ల పరిశ్రమలు పూర్తిగా మూసివేయబడతాయి.



స్థాయిలో అమలులోకి వస్తుంది. ఆ స్థాయి ఉత్పత్తి యొక్క యితోధిక సామాజికీకరణను కలిగిస్తుంది. ప్రతి వలయంలో కార్మికవర్గపు వర్గపోరాటం అంతకంతకూ నిశితమైన రూపాలు ధరిస్తుంది. పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానపు పునాది మరింత బలహీనపడుతుంది. ఈ విధంగా బలహీనమవుతూ, చివరకు పెట్టుబడిదారీ విధానం శాశ్వతమైన ఆర్థిక సంక్షోభంలో చిక్కుకొని, తీరని సంక్షోభానికి గురి అవుతుంది. అందుచేత నేడు పెట్టుబడిదారీ దేశాలన్నీ తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయాయి. గతంలో పెట్టుబడిదారీ ప్రపంచంలో వచ్చిన సంక్షోభాలకూ, యిప్పుడొస్తున్న సంక్షోభాలకు ప్రధానమైన తేడా ఏమిటంటే, గతంలో 8, 10 సం॥లకో వచ్చేది. కానీ యిప్పుడది 1, 2 సం॥లకో ఒక్కొక్కసారి కొన్ని నెలలకో, వెంట వెంటనే వస్తుంది. అంటే సంక్షోభానికి-సంక్షోభానికీ మధ్య కాలవ్యవధి తగ్గుతుంది. ఇది పెట్టుబడిదారీ వ్యవస్థ చివరి దశనూ, పతనాన్ని, నాశనాన్ని సూచిస్తున్నది.

## 41. పెట్టుబడియొక్క అంగ నిర్మాణానికీ, లాభపు రేటుకూ గల సంబంధ మేమి ?

పునరుత్పత్తి : బ్రతకడానికి సమాజం పాదార్థిక సంపదను నిత్యం పుత్పత్తి చేయాలి. ఉత్పత్తి సాధనాలనూ, అనుభోగ వస్తువులనూ, అనుభుక్తమైన పుత్పాదితాలను భర్తీచేయాలి. అనగా సామాజిక పుత్పత్తి నిత్యం పునరుద్ధరింపబడాలి. ఈ ప్రక్రియలో పాదార్థిక సంపద మాత్రమేగాక, ఉత్పత్తి సంబంధాలు, నిర్దిష్ట సామాజిక పుత్పత్తి విధానానికి చెందిన సంబంధాలు కూడా పునరుత్పత్తి చేయబడతాయి.

పునరుత్పత్తి రెండు రకాలు.

1) సరళ పునరుత్పత్తి.

2) విస్తృత పునరుత్పత్తి.

సరళ పునరుత్పత్తి : పుత్పత్తి కేవలం పునరావృతం అయినపుడు, క్రొత్తగా సృష్టింపబడిన పుత్పత్తి సాధనాలు, అనుభోగ వస్తువులూ ఖర్చయిన వాటిని భర్తీ చేసినపుడు జరిగే పునరుత్పత్తి సరళ పునరుత్పత్తి.

పెట్టుబడిదారీ వ్యవస్థలో క్రియాత్మక పెట్టుబడి ఏటేటా అదే ప్రమాణంలో పునరుత్పత్తి చేయబడితే, ఆ పునరుత్పత్తి సరళమైనది. సరళ పునరుత్పత్తి అంటే,

యంత్రాలనూ, వుత్పత్తి పద్ధతులను వుపయోగించడానికి పెట్టుబడిదార్లను ప్రోత్సహిస్తుంది. పెట్టుబడిదారులు పాత యంత్రాలను తొలగించి కొత్తవి పెడతారు. స్థిర పెట్టుబడి అపారమైన ప్రమాణంలో పునరుద్ధరింపబడుతుంది. ఇది ఉత్పత్తి సాధనాల కొరకు ఎక్కువ డిమాండును సృష్టిస్తుంది. మాంద్యంపోయి పునరుజ్జీవన దశ వస్తుంది.

ఇలా సంక్షోభం నుండి బయటపడే మార్గం సంక్షోభంలోనే వుంది. దాని పాదార్థిక ప్రాతిపదిక ఏమిటంటే పెద్దయెత్తున స్థిర పెట్టుబడి యొక్క పునరుద్ధరణ. అది వుత్పత్తి సాధనాల కొరకు వూపు యిస్తుంది. యంత్రాల వుత్పత్తి పరిశ్రమలలోకి ఎక్కువ శ్రామికులు ఆకర్షింపబడతారు. ఆ శ్రామికులకు అంతకన్న ఎక్కువ పరిమాణంలో జీవితావసర వస్తువులు కావాలి. కావున జీవితావసర వస్తువుల నుత్పత్తి చేసే పరిశ్రమలు విస్తరిస్తాయి. ఇది మళ్ళీ ఉత్పత్తి సాధనాల ఉత్పత్తిని పెంపొందిస్తుంది. పెట్టుబడిదారీ సమాజపు ఉత్పాదపు యంత్రాంగానికి వూపు లభిస్తుంది. ఉత్పత్తి వికసిస్తుంది. వికాసదశ మళ్ళీ కొత్త సంక్షోభానికి కావలసిన పూర్వావసరాలను సృష్టిస్తుంది. వికాసదశలో ఉత్పత్తి పెరిగినప్పటికీ కార్మికుల స్థితి గణనీయంగా మారదు. శ్రమశక్తి విలువ కార్మిక వర్గపు అనుభోగానికి (consumption) హద్దుగా వుండడం కొనసాగుతుంది. అనగా మునుపటి సంక్షోభాన్ని కలిగించిన అంతర్ వైరుధ్యాలన్నీ అభివృద్ధి చెందడం కొనసాగుతుంది. ఉత్పత్తికి మార్కెట్‌తో పొంతన వుండదు. సరుకు వనరుల పరిమాణానికి సమాజపు బలవంతమైన డిమాండ్‌తో పొంతన వుండదు. అధికోత్పత్తి మొదట ప్రచ్ఛన్నంగా వుండి, త్వరలో తేటతెల్లమౌతుంది. సరుకులు మితిమీరి ఉత్పత్తి అయినాయనీ, వాటిని అమ్మడం అసాధ్యమనీ స్పష్టమౌతుంది. కనుక ధరలు పడిపోవడమూ, వాటి వెంట లాభాలు పడిపోవడమూ ప్రారంభమౌతుంది. మరుసటి సంక్షోభం దాని విలక్షణ గుణాలతో మొదలవుతుంది.

ఈ విధంగా వ్యాపార వెల్లువ, ఆర్థిక సంక్షోభం ఒకదాని వెనుక ఒకటి వస్తుంటాయి. ఆర్థిక సంక్షోభం వచ్చినప్పుడల్లా పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానం పునాదులతో సహా కదిలిపోతుంది. ప్రతి ఆర్థిక సంక్షోభమూ పెట్టుబడిదారీ వ్యవస్థకు ఒక దెబ్బ. ఎందుకంటే అది విప్లవానికి కావలసిన వస్తుగత, ఆత్మగత, పూర్వావసరాల సృష్టిని పెంపొందిస్తుంది. ప్రతి వలయమూ కొత్త, వున్నత సాంకేతిక



ఇంతేగాదు, పెట్టుబడిదారులు బ్యాంకుల నుండి అప్పులు తెచ్చి పరిశ్రమలు స్థాపించారు. ఎప్పుడైతే పరిశ్రమలు మూలబడతాయో అప్పుడు పెట్టుబడిదారులు బ్యాంకులకు తమ బాకీలను తీర్చలేరు. బ్యాంకులు తమ డిపాజిటర్లకు తిరిగి డబ్బును ఇవ్వలేవు. ఫలితంగా బ్యాంకులు దివాలా తీస్తాయి. బ్యాంకులో డబ్బు దాచుకొన్న సామాన్య ప్రజలు, మధ్యతరగతి ప్రజలు సర్వనాశన మవుతారు. దీనినే "ఆర్థిక సంక్షోభం" అని అంటాము. ఇది అన్ని రంగాలకు, పరిశ్రమలకు వ్యాపిస్తుంది. ఇట్టి దానిని "సర్వవ్యాపిత ఆర్థిక సంక్షోభం" అంటాము. ఆర్థిక సంక్షోభానికి పునాది పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలోనే వుంది. పెట్టుబడిదారీ విధానం అభివృద్ధి అయిన కొలదీ సంక్షోభం అనివార్యంగా వస్తుంది.

పారిశ్రామిక సంక్షోభం ఫలితంగా ఉత్పత్తి కవసరమగు ప్రత్తి, జనుము, చెరకు, పొగాకు, ఉన్ని మొదలగు వ్యవసాయక ముడిసరుకులకు గూడా డిమాండ్ తగ్గుతుంది. అనగా వ్యవసాయంలోగూడా సంక్షోభం వస్తుంది. రైతులు దివాలా తీస్తారు. వ్యవసాయ సంక్షోభంవల్ల దెబ్బతిన్న జనసామాన్యం పారిశ్రామిక వస్తువులను కొనలేకపోవుటచే, వాటి అమ్మకం బాగా తగ్గిపోయి, పరిశ్రమలు ఇంకా దెబ్బ తింటాయి. శ్రామికవర్గం యితర కష్టజీవులు యింకా చాలా పేదవారైపోవుటవల్ల, వారి కొనుగోలుశక్తి ఇంగా విపరీతంగా పడిపోవుటవల్లా వ్యవసాయ పంటలకు డిమాండ్ తగ్గుతుంది. అమ్మకాలు తగ్గిపోతాయి. పంటలు విపరీతంగా నిలువ వుండిపోయి వాటి ధరలు పడిపోతాయి. దీని ఫలితంగా వ్యవసాయోత్పత్తి ఇంకా బాగా తగ్గిపోతుంది. ఈ విధంగా పారిశ్రామిక సంక్షోభం "వ్యవసాయక సంక్షోభానికి" త్రోవతీసి రెండూ విడదీయరానంతగా పెనవేసుకపోతాయి.

సరళ సరుకు ఉత్పత్తిలో గూడా, సరుకుల చలనమూ, డబ్బు చలనమూ సమవశించినప్పుడు, సిద్ధాంతరీత్యా సంక్షోభాలు కలిగే అవకాశం వుండిందని మార్క్స్ నిరూపించాడు. కానీ పెట్టుబడిదారీ వ్యవస్థలో మాత్రమే, పెట్టుబడిదారీ వ్యవస్థ భారీస్థాయి యంత్రోత్పత్తి ప్రాబల్యం వహించే దశకు చేరుకొన్నప్పుడు సంక్షోభాలు వాస్తవమౌతాయి.

ఆర్థిక సంక్షోభాలకు అత్యంత లోతైన కారణం పెట్టుబడిదారీ వ్యవస్థలోని మౌలిక అంతర్వైరుధ్యం - ఉత్పత్తి యొక్క సామాజిక స్వభావానికీ, సొంతపరచు

కోవడం యొక్క పెట్టుబడిదారీ సొంత రూపానికి మధ్యగల వైరుధ్యం. ఉత్పాదక శక్తులకూ, పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాలకూ మధ్యగల వైరుధ్యాన్ని అది ప్రతిబింబిస్తుంది.

## 39. సంక్షోభం నుండి తప్పుకోవడానికి పెట్టుబడిదారులు అవలంబించే మార్గమేది ?

పెట్టుబడిదారులు అధికోత్పత్తి సంక్షోభం నుండి తప్పుకోవడానికి ఉత్పత్తిని తగ్గించడం అవసరమవుతుంది. వారు సరుకుల నుత్పత్తిచేసే కొన్ని పరిశ్రమలను మూసివేస్తారు. అంతేగాక ఈ పరిశ్రమలకు కావలసిన యంత్రాలను ఉత్పత్తి చేసే పరిశ్రమలను గూడా మూసివేస్తారు. ఫలితంగా కార్మికులు పనిని కోల్పోయి వారి ఆదాయం యింకా పూర్తిగా పడిపోతుంది.

అంతేగాక పెట్టుబడిదారులు సంక్షోభం నుండి తొందరగా బయటపడటానికి నిలువవున్న సరుకులను ఉచితంగా పంచిపెట్టరు. వాటిని నాశనం చేస్తారు. సరుకుల ఉత్పత్తి సమాజావసరాలకు ఎక్కువైకాదు ఈ విధంగా గావింపబడేది. శ్రామికులకు అన్నీ అవసరమే. కానీ వారేమీ కొనలేరు. పొందలేరు. కారణం డబ్బు లేకపోవడమే. ఉదా : 1929-34 లలో పెట్టుబడిదారీ ప్రపంచంలో పెద్ద సంక్షోభం వచ్చింది. అది పెట్టుబడిదారీ దేశాలన్నిటిని వ్యాపివేసింది. లక్షల టన్నుల టీ, కాఫీ సముద్రంలో కలిపారు. లక్షల ఎకరాల గోధుమ పంటను తగులబెట్టారు. లక్షల టన్నుల గోధుమలను ఫ్యాక్టరీలలో బొగ్గుకు బదులుగా వాడారు. కోట్ల పశువులను చంపారు. అనేక గనులు జలమయం గావింపబడినవి. ఫ్యాక్టరీలు వగైరా తుప్పుపట్టిపోయినవి.

సంక్షోభం నుండి తప్పుకోవడానికి యింకొకమార్గం ఏమంటే, యితర దేశాలలో మార్కెట్లకై వాటిపై దండెత్తి వాటిని వలసదేశాలుగా మార్చుకొంటారు. అంతేగాక అభివృద్ధిచెందుతున్న దేశాలకు పెట్టుబడిని ఎగుమతిచేసి వాటిని అర్థవలస దేశాలుగా మార్చుతారు.

## 40. పెట్టుబడిదారీ విధానంలో కొన్ని సంవత్సరముల కొకమారు సంక్షోభం రావడానికి కారణమేమి ?

ఆర్థిక సంక్షోభాలు పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానంలో మాత్రమే ఆవిర్భ



వించినాయనీ, మళ్ళీ మళ్ళీ కలుగుతాయనీ చరిత్ర నిరూపించింది. సంక్షోభాల కారణం, ఈ ఉత్పత్తి విధానం స్వభావంలో వుంది. ఈ విధానంలో అంతర్గతంగా వున్న నియమాలచేతా, వైరుధ్యాలచేతా నిర్ణయింపబడుతుంది.

సంక్షోభాలు పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థలో బాగా క్రమబద్ధమైన ఘటనలు. ఒక సంక్షోభం ప్రారంభం నుండి మరుసటి సంక్షోభపు ప్రారంభం వరకు గల కాలాన్ని పారిశ్రామిక వలయం అంటారు. దానిలో నాలుగు దశలు ఉన్నాయి. సంక్షోభం, మాంద్యం, పునరుజ్జీవనం, వికాసం.

సంక్షోభం : వలయంలోని మొదటి, నిర్ణయాత్మక దశ. మామూలుగా మొదట అది వర్తకంలో కనిపిస్తుంది. అమ్మకం కాని సరుకుల నిల్వలు పెరుగుతాయి. మొదట స్థిరమైన అనుభోగ వస్తువులు (Things for consumption) సంక్షోభపు ప్రభావానికి గురి అవుతాయి. తరువాత మౌలిక అవసరాలు గూడా గురి అవుతాయి. క్రమక్రమంగా సరుకుల నిలువలు పెరుగుతాయి, ఉత్పత్తిని తగ్గించడం అవసరమౌతుంది.

సరుకు ఖాతా సంక్షోభం చిల్లర, టోకు, వర్తకపు పెట్టుబడిదార్ల దివాలా ద్వారా వ్యక్తమౌతుంది. ఇది ఉత్పత్తి తగ్గించడానికి సంకేతం. డబ్బు కొరత వల్ల వడ్డీరేటు పెరుగుతుంది. స్టాక్ఎక్స్ఛేంజిలో షేర్ల ధరలు పడిపోతాయి. డివిడెండ్లు తగ్గుతాయి. దీనితో దివాలా పరంపర ప్రారంభమౌతుంది. పెట్టుబడిదారీ ఉత్పత్తి అత్యంత హీనదశకు పడిపోయి, సంక్షోభం శిఖర దశకు చేరిందని సూచిస్తుంది. తరువాత కొంతకాలం ఉత్పత్తి యథావిధంగా వుంటుంది. ఈ దశను మాంద్యం అంటారు.

సంక్షోభ కాలంలో ఉత్పత్తి తగ్గి, సరుకుల ధరలు పడిపోవడం వలన ఉత్పత్తికీ, అనుభోగానికీ (consumption) మధ్యగల అసమతూకం తాత్కాలికంగా తొలగిపోతుంది. మాంద్యకాలంలో ధరలు తక్కువగా వుంటాయి. సరకుల నిలువలు కరిగిపోతాయి. కానీ, తక్కువ ధరలు తగినంత పెద్ద లాభాలను ఇవ్వవు. తక్కువ ధరతో గరిష్ట లాభాలను పొందాలనే వాహం శ్రమశక్తిని దోపిడిచేసే రేటును పెంచడం ద్వారా ఉత్పత్తి ఖర్చులను తగ్గించడానికీ, మరింత సమర్థవంతమైన

**45. పారిశ్రామిక పెట్టుబడి (Industrial Capital), వర్తకపు పెట్టుబడి (Business or Mercantile Capital), వడ్డీ, ద్రవ్య పెట్టుబడి (finance Capital) - వీటిని వివరించుము.**

**పారిశ్రామిక పెట్టుబడి (Industrial Capital) :**

వ్యష్టి పెట్టుబడి వరుసగా మూడు చలన దశల గుండా గడచి మూడు భిన్నమయిన క్రియాత్మక రూపాలు (functional forms) ధరిస్తుంది.

మొదటి దశలో వ్యాపారంలో వినియోగించబడిన పెట్టుబడి "ధనం పెట్టుబడి" అనే మొదటి క్రియాత్మక రూపంలో ఉంటుంది. ధనం పెట్టుబడి యొక్క క్రియ ఏమిటంటే, అది శ్రమశక్తిని ఉత్పత్తి సాధనాలతో కలిపి ఉత్పత్తికి కావలసిన పరిస్థితులను సిద్ధం చేస్తుంది. మొదటి దశ అంతంలో పెట్టుబడి ధనరూపం నుండి ఉత్పాదక పెట్టుబడి రూపంగా (శ్రమశక్తి+ఉత్పత్తి సాధనాలు) మారుతుంది.

ధన పెట్టుబడి → ఉత్పాదక పెట్టుబడి

రెండవదశలో వ్యాపారంలో వినియోగించిన పెట్టుబడి "ఉత్పాదక పెట్టుబడి" అనే తన రెండవ క్రియాత్మక రూపంలో ఉంటుంది. ఉత్పాదక పెట్టుబడి యొక్క క్రియ ఏమిటంటే ఉత్పత్తి ప్రక్రియ ఫలితంగా ఏర్పడే కొత్త సరుకులలో రూపు దాల్చిన అదనపు విలువను సృష్టించడం. రెండవ దశ అంతంలో పెట్టుబడి తన ఉత్పాదక పెట్టుబడి రూపం నుండి "సరుకు పెట్టుబడి" రూపంగా మారుతుంది.


ఉత్పాదక పెట్టుబడి → సరుకు పెట్టుబడి

మూడవదశలో వ్యాపారంలో వినియోగించిన పెట్టుబడి "సరుకు పెట్టుబడి" అనే తన మూడవ క్రియాత్మక రూపంలో వుంటుంది. సరుకు పెట్టుబడి యొక్క క్రియ ఏమిటంటే సరుకులను అమ్మి ధనం చేసుకోవడం, వినియోగించబడిన పెట్టుబడి యొక్క విలువనూ, అదనపు విలువనూ ధనరూపంలో పొందడం. మూవడ దశ అంతంలో పెట్టుబడి "తన సరుకు పెట్టుబడి" రూపం నుండి మరల ధన పెట్టుబడిగా మార్పు చెందుతుంది.

సరుకు పెట్టుబడి → ధన పెట్టుబడి

ధన పెట్టుబడి, సరుకు పెట్టుబడి చలామణి రంగంలో పనిచేస్తాయి. అది చలమాణి పెట్టుబడి.

మూడు దశలలోనూ పెట్టుబడి చలనాన్ని ఈ విధంగా వ్యక్తం చేయవచ్చు:




కాని విలువల విషయంలో, రెండవ దశలో రూపొందే సరుకు పెట్టుబడి ఉత్పాదక పెట్టుబడి కన్నా ఎక్కువ విలువ గలిగి వుంటుంది. అదే విధంగా మూడవ దశలో రూపొందే ధన పెట్టుబడి మొదటి దశలోని ధన పెట్టుబడి కన్నా ఎక్కువ విలువ గల్గి వుంటుంది. ఈ మూడు దశలగుండా పెట్టుబడి చలనాన్ని ధన పెట్టుబడి, ఉత్పాదకపు పెట్టుబడిగాను, సరుకు పెట్టుబడిగాను, అంతిమంగా మళ్ళీ ధన పెట్టుబడి గాను మారడాన్ని పెట్టుబడి చక్ర క్రమం అంటారు.

పై రూపాలను ధరించి, పై క్రియలను నిర్వహించే వ్యష్టి పెట్టుబడిని, అది ఏ ఆర్థిక రంగంలో వినియోగింపబడిందనే దానితో నిమిత్తం లేకుండా, మార్క్స్ పారిశ్రామిక పెట్టుబడి అన్నాడు.

**వర్తకపు పెట్టుబడి లేక వాణిజ్య పెట్టుబడి (Business Capital) :**

గుత్త పూర్వ పెట్టుబడిదారీ యుగంలో వాణిజ్య పెట్టుబడిని మార్క్స్ చలామణీ రంగంలో పనిచేసే పారిశ్రామిక పెట్టుబడిలో ఒక ప్రత్యేక భాగంగా నిర్వచించినాడు. వాణిజ్య పెట్టుబడి చలామణి పెట్టుబడి యొక్క రెండు క్రియలను నిర్వహిస్తుంది. రెండూ పెట్టుబడిదారీ వుత్పత్తికి చాలా ముఖ్యమైనవి.

1) తయారైన సరుకులను అమ్మడం.

సామ్రాజ్యవాద దేశాలలో పెట్టుబడికి, శ్రమకు వైరుధ్యం వుంటుంది. ఈ దశలో కార్మికవర్గం అంతకుపూర్వం ఎన్నడూ ఎరుగనంత పెద్ద ఎత్తున నిరంతర దోపిడీకి గురిచేయబడుతుంది. దోపిడీ తీవ్రత బాగా పెరుగుట వలన, కార్మికుల జీవన స్థితిగతులు అధ్వాన్నమగుట వలన, కార్మిక వర్గానికి బూర్జువా వర్గానికి మధ్య పోరాటం పెరుగుతుంది. పాత పోరాట రూపాలు పనికిరాని పరిస్థితి ఏర్పడుతుంది. ఇక దోపిడీ నుండి కార్మికవర్గం విముక్తి అవడానికి మిగిలింది సాయుధ విప్లవ మార్గమొక్కటే. ఈ విధంగా సామ్రాజ్యవాదం కార్మికవర్గాన్ని సోషలిస్టు విప్లవ దశకు తీసుకుపోతుంది.

సామ్రాజ్యవాద దశలో మార్కెట్లకై యితర దేశాలను ఆక్రమించుకోవాలని అన్ని సామ్రాజ్యవాద దేశాలు ఎల్లప్పుడు తీవ్రంగా ప్రయత్నిస్తాయి. దీని ద్వారా సామ్రాజ్యవాదుల మధ్య వైరుధ్యం తీవ్రమై వలసలు, అర్ధ వలసలు, నయా వలసల కొరకు జరిగే పోరాటం యుద్ధానికి త్రోవతీస్తుంది. ఈ యుద్ధాలు సామ్రాజ్యవాదాన్ని బలహీనపరుస్తాయి. దాని పునాదులు కదలిపోతాయి. ఈ విధంగా సామ్రాజ్యవాదం సోషలిస్టు విప్లవం దగ్గరపడేటట్లు చేస్తుంది. వలస దేశాలలోని ప్రజలు తమ విముక్తి కోసం విప్లవ పోరాటాలు మరింత దృఢంగా కొనసాగించేందుకు దారితీస్తుంది.

ఈ విధంగా సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలన్నింటినీ ఉచ్చస్థాయికి తీసుకొనిపోయి సోషలిస్టు విప్లవాన్ని ఎజెండాలోకి తెచ్చి, దాని విజయం అనివార్యం చేస్తుంది. కాబట్టి సామ్రాజ్యవాదం మరణశయ్యపై వున్న పెట్టుబడిదారీ వ్యవస్థ అని లెనిన్ అన్నాడు.



2) ఉత్పత్తి ప్రక్రియ [ముడి పదార్థాలు, అర్ధ తయారీ వస్తువులు (Semi - finished goods) యంత్రాలు, వగైరాల క్రమబద్ధమైన సరఫరా] యొక్క నిరంతర పునరుద్ధరణకు కావలసిన పరిస్థితులు సృష్టించడం.

వాణిజ్య పెట్టుబడి సన్నకారు సరుకు ఉత్పాదకుల దోపిడీ వ్యవస్థను సృష్టిస్తుంది. లాభదాయకం కాని ధరలకు అమ్మేటట్టు వారిని నిర్బంధించడం ద్వారా వాణిజ్య పెట్టుబడి వాళ్ళ అదనపు ఉత్పాదితం యొక్క విలువను అపహరిస్తుంది. ఇది మొత్తం పారిశ్రామిక పెట్టుబడియొక్క లాభం రేటును పెంచి, అనేక సందర్భాలలో బతకడానికి కూడా చాలని ఆదాయాలు గల రైతుల, చేతిపనివాళ్ళ స్థితిని మరింత హీన పరుస్తుంది. సన్నకారు ఉత్పాదకులు వాణిజ్య పెట్టుబడిచేత మాత్రమే గాక, మొత్తం పారిశ్రామిక పెట్టుబడిచేత గూడా దోపిడీ చేయబడతారని సగటు లాభం సిద్ధాంతం తెలియజేస్తుంది.

పారిశ్రామిక పెట్టుబడి నుండి వాణిజ్య పెట్టుబడి వేరుపడడం వలన మొత్తం పారిశ్రామిక పెట్టుబడి మరింత త్వరగా చేతికి వస్తుంది: దాని టర్నోవర్ పెరుగుతుంది: ఉత్పత్తి ప్రమాణానికీ, సగటు లాభం మొత్తానికీ, రేటుకూ పెరిగే ధోరణి ఏర్పడుతుంది.

వాణిజ్య పెట్టుబడి, పెట్టుబడిదారీ సంచయాన్ని స్వదేశీ, ప్రపంచ పెట్టుబడిదారీ మార్కెట్ల అభివృద్ధిని త్వరపరచి, అదే సమయంలో పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క అంతర్వైరుధ్యాలను తీవ్ర పరుస్తుంది.

1) వాణిజ్య పెట్టుబడి కార్మిక వర్గపు దోపిడీని తీవ్రపరుస్తూ, సరుకుల ధరలను పెంచడానికిగానీ, వాటి నాణ్యాన్ని తగ్గించడానికిగానీ ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటుంది. ధరల పెరుగుదలలు తరుచుగా కార్మికులు తమ యజమానుల నుండి గుంజుకునే వేతన లాభాలను పూర్తిగా హరిస్తాయి.

2) వాణిజ్య పెట్టుబడి పెట్టుబడిదారీ పూర్వ ఆర్థిక రూపాల యొక్క, సన్నకారు పెట్టుబడిదారీ సంస్థల యొక్క విధ్వంసాన్ని త్వరపరిచి, అప్పుడప్పుడు పట్టణాలలోనూ, గ్రామాలలోనూ గల పెటీ బూర్జువా స్థితిని క్షీణపరుస్తుంది. ఇది

ఉత్పత్తి యొక్క, పెట్టుబడియొక్క సాంద్రీకరణనూ (Concentration), కేంద్రీకరణనూ (Centralization) త్వరపరుస్తుంది.

3) వర్తక కంపెనీలలో అమ్మకం కాని సరుకులు విస్తారంగా ప్రోగు పడడం వలన ఉత్పాదకులకూ, మార్కెట్టుకూ మధ్య గల సూటి లంకెలు భగ్నమై, తత్ఫలితంగా అమితోత్పత్తి సంక్షోభాలు తీవ్రమౌతాయి.

**వడ్డీ పెట్టుబడి లేక రుణ పెట్టుబడి :**

రుణ పెట్టుబడి పారిశ్రామిక పెట్టుబడియొక్క ప్రత్యేకమయిన, రూపాంతరం చెందిన భాగమూ, రూపమూ. అది దాని సొంతవారుని చేత నిర్ణీత కాలంపాటు అరువుగా యివ్వబడే డబ్బు పెట్టుబడి. కూలి శ్రమ దోపిడి ప్రాతిపదిక మీద వడ్డీ అనబడే నిర్దిష్టమైన ప్రయోజనం కొరకు చెల్లించబడేది. అది క్రియాత్మక పెట్టుబడి యొక్క చలామణిని పెంపొందిస్తుంది. కాని రుణ పెట్టుబడి మరొక వ్యక్తికి అరువుగా యివ్వబడే డబ్బు కాదు. అది రుణదాతకూ, రుణగ్రస్తునికీ గల ఆర్థిక సంబంధం: పెట్టుబడిదారీ దోపిడీదారు సంబంధాల ఏకైక వ్యవస్థ యొక్క భాగమూ, రూపమూ.

రుణ పెట్టుబడి యొక్క ప్రధాన మూలాలు: వివిధ పరిశ్రమలలో తాత్కాలికంగా పనిలేకుండా వున్న డబ్బు పెట్టుబడి, నగదు రూపంలో వున్న సంస్థల అదనపు విలువ భాగం; బ్యాంకులలో సాంద్రీకరింపబడిన (Concentrated) ప్రజల మిగులు డబ్బూ, ఆదాయాలూ; ప్రభుత్వ బడ్జెట్‌లో పనిలేని నిధులు, పెన్షన్, యిన్సురెన్సు నిధులూ వగైరా.

క్రియాత్మక పెట్టుబడిదారులు రుణ పెట్టుబడి యొక్క వినియోగదారులు.

రుణం "ఆస్తిగా వుండే పెట్టుబడిని" (ఉత్పత్తితో సూటి సంబంధం లేనట్టి దానిని) "క్రియగా ఉండే పెట్టుబడి" నుండి (అనగా శ్రమను సూటిగా దోపిడి చేసే దాని నుండి) వేరుచేసి, దానికి పోటీ స్థానంలో పెడుతుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క తొలి దశలలో ఈ వేర్పాటు తాత్కాలికమైనదిగా వుండి, రుణం తీర్చబడిన వెంటనే అదృశ్యమయ్యేది. తరువాత యిది శాశ్వతమై, పెట్టుబడిదారీ



## 53. సామ్రాజ్యవాదం కేవలం వెనకబడ్డ దేశాలనేగాక, అభివృద్ధి చెందుతున్న దేశాలను సైతం ఆక్రమించుకోడాని కెందుకు ప్రయత్నిస్తుంది ?

సామ్రాజ్యవాదమంటే అన్యదేశ ఆక్రమణలకై (Annexation) ప్రయత్నించడం. 1880-90 తరువాత అన్యాక్రాంత (వలస) విధానం అత్యంత రూపం దాల్చింది. సామ్రాజ్యవాదం యొక్క విశిష్ట లక్షణమేమంటే, అది వెనుకబడ్డ దేశాలనేగాక (వ్యవసాయ ప్రాంతాలను మాత్రమేగాక) అభివృద్ధి చెందుతున్న దేశాలను సైతం (పారిశ్రామికంగా అత్యున్నత అభివృద్ధిదశలో నున్న ప్రదేశాలను సైతం, ఆక్రమించుకోడానికి ప్రయత్నిస్తుంది. బెల్జియం కొరకు జర్మనీ ఉబలాట పడింది, లొరైన్ కొరకు ఫ్రాన్స్ తహతహలాడింది, ఎందుకంటే :

1) ప్రపంచం యిదివరకే విభజింపబడినందున, దాన్ని పునర్విభజింప చేసుకోవాలనుకునే రాజ్యాలు అన్నిరకాలైన దేశాల మీదకు (ప్రదేశాల మీదకు) చేతులు చాచవలసి వస్తుంది.

2) సామ్రాజ్యవాదం యొక్క ప్రధాన లక్షణాల్లో ఒకటేమిటంటే పెద్ద రాజ్యాలు ఆధిపత్యం కొరకు అంటే భూభాగాలు సంపాదించడానికి, తమలో తాము పోటీ పడుతాయి. ఈ భూభాగాలు తమ సొంతానికి అవసరం లేకపోవచ్చు. శత్రువును బలహీనపరచేటందుకు, వాని ఆధిపత్యాన్ని దెబ్బకొట్టేందుకు అది అవసరం.

## 54. "సామ్రాజ్యవాదం మరణశయ్య మీద వున్న పెట్టుబడిదారీ వ్యవస్థ" అనే లెనిన్ సూక్తిని వివరించుము ?

సామ్రాజ్యవాదమనగా మరణశయ్యపై వున్న పెట్టుబడిదారీ విధానమని లెనిన్ తెలియజేశాడు. వివిధ సామాజిక వ్యవస్థలు మారుతూ వచ్చాయని, సమాజం నిరంతర మార్పు చెందుతూ వుందని మనకు తెలుసు. అలాగే సామ్రాజ్యవాదం చరిత్రలో శాశ్వతంకాదు. దీనికి కూడా తాత్కాలిక స్వభావం మాత్రమే వుంది. సామ్రాజ్యవాదం పెట్టుబడిదారీ వ్యవస్థలోని వైరుధ్యాలన్నిటినీ చరమ స్థాయికి తీసుకొనిపోయి తీవ్రతరం చేస్తుంది. అనగా విప్లవానికి కావల్సిన హంగులన్నీ సమకూర్చిపెడుతుంది.

## 52. గుత్త వ్యాపార సంస్థలు సామ్రాజ్యవాదంలో పోటీని రద్దు చేస్తాయా ?

బూర్జువా అర్థశాస్త్రజ్ఞులు సామ్రాజ్యవాదంలో గుత్త వ్యాపార సంస్థలు పోటీని అంతం చేస్తాయని అంటారు. కానీ అలా జరుగదు. గుత్త వ్యాపార సంస్థల స్థాపన పోటీని రద్దు చేయకపోవడమే గాక, తద్వ్యతిరేకంగా దానిని తీవ్రపరచడం జరుగుతుంది. అతర్వైరుధ్యాలు మహా తీవ్రమౌతాయి.

సామ్రాజ్యవాదానికి ముందు పోటీ పోరాటపు ప్రధాన పరికరం ఏమిటంటే, సాంకేతిక అభివృద్ధి, తత్ఫలితంగా ఉత్పత్తి ఖర్చులనూ, ధరలనూ తగ్గించడమూనూ. సామ్రాజ్యవాదంలో పోటీపోరాటం ప్రధానంగా మహాశక్తివంతమైన గుత్త సంస్థల చేత చేయబడుతుంది. గుత్తాధిపత్యం సొంతస్వామ్యం మీద ఆధారపడింది గనుకే, గుత్త సంస్థల లోపలా గుత్త సంస్థల మధ్య పెట్టుబడిదారీ పోటీ అనివార్యమౌతుంది. ఈ నూతన పరిస్థితులలో పోటీపోరాటంలో ప్రధాన సాధనం ఏమిటంటే, గుత్తాధిపత్యాన్ని సంపాదించుకోవడం, అనగా అధిక సౌకర్యయుతమైన, అనితరమైన స్థానాన్ని సంపాదించుకోవడం. సాంకేతిక అభివృద్ధి గుత్త అజమాయిషీ ప్రయోజనాలకు లోబరచబడుతుంది.

సామ్రాజ్యవాదంలో పోటీపోరాటపు లక్ష్యం కూడా మారుతుంది. ఇంతకు ముందు పోటీ అనేది సమాన పెట్టుబడి మీద సమాన లాభాలు వచ్చేటట్లు కట్టుదిట్టం చేసే సంవిధానంగా వుండింది. కానీ, గుత్త సంస్థలు సగటు లాభంతో తృప్తిపడవు. అవి అధికలాభాలు సంపాదించటానికి యితర సంస్థలతో పోటీ పడుతాయి. తమ గుత్త స్థానం మూలంగా అవి పోటీ సంవిధానాన్ని ఆ లక్ష్యానికి ఉపయోగించగల్గుతాయి. గుత్త సంస్థలు తమ ప్రత్యర్థిని బలహీనపరచడానికిగాక ధ్వంసం చేయడానికి పూనుకుంటాయి. బాహాటపు పోటీ పోయి దాని స్థానంలో కొద్దిమంది తక్కిన వాళ్ళకు వ్యతిరేకంగా చేసే కుట్రలు వచ్చినాయి. దీనితో సామ్రాజ్యవాదంలోని పోటీకి కొత్తగుణం అబ్బి ఆ పోటీ తీవ్రమౌతుంది. అదే సమయంలో పోటీపోరాటం విస్తరిస్తుంది. అది కొత్త రంగాలనూ, కొత్త భాగస్వాములనూ ఆవరిస్తుంది.



వర్గాన్ని రుణదాతలూ, రుణగ్రహీతలూ అనే ధాతువులుగా విభజించింది. డబ్బుగల పెట్టుబడిదార్లకూ, క్రియాత్మక పెట్టుబడిదార్లకూ మధ్య గల ఈ సంబంధాల మూలంగా వాళ్ళు సంయుక్తంగా కార్మిక వర్గాన్ని దోపిడీ చేస్తారనే విషయాన్ని తెలుసుకొనడం కష్టమైంది.

## 46. ఫైనాన్స్ పెట్టుబడి (Finance Capital) అంటే ఏమిటి ?

పరిశ్రమలలాగే బ్యాంకింగ్ వ్యవస్థ కూడా గుత్త సంస్థలను ఉత్పన్నం చేస్తుంది. బ్యాంకింగ్ గుత్త సంస్థల అభివృద్ధికి కారణం బ్యాంకు పెట్టుబడి యొక్క ఉన్నత సాంద్రీకరణా (concentration) కేంద్రీకరణా (Centralization). ఇది ఉత్పత్తి సాంద్రీకరణ యొక్క ఫలితం. ఈ సాంద్రీకరణ మూలంగా అంత వరకు ఎక్కువ డబ్బు పెట్టుబడి బ్యాంకులలో డిపాజిట్ అయింది; ఉత్పత్తి విస్తరణ మూలంగా పరిశ్రమలలోని మొత్తం క్రియాత్మక పెట్టుబడితో అప్పుగా తెచ్చిన నిధుల నిష్పత్తి పెరిగింది. పెద్ద సంస్థలకు పెద్దరుణాలు అవసరమయినాయి. ఇది కూడా బ్యాంకుల విస్తరణను ప్రోత్సహించింది.

పారిశ్రామిక గుత్త సంస్థలూ, బ్యాంకింగ్ గుత్త సంస్థలూ, ఏర్పడడంతో బ్యాంకులకూ, పారిశ్రామిక సంస్థలకూ మధ్యగల సంబంధం మారింది. బ్యాంకింగ్ గుత్త సంస్థలు రుణం సమకూర్చేపనికి యింక ఎంత మాత్రమూ పరిమితం కావు. అవి పరిశ్రమలలో దూరుతాయి. బ్యాంకులు పారిశ్రామిక కంపెనీలలో షేర్లను కొంటాయి. సెక్యూరిటీలను హామీగా పెట్టుకొని వాటికి డబ్బును యిస్తాయి. కొత్త పారిశ్రామిక సంస్థలను ఏర్పర్చడంలో పాల్గొంటాయి. ఈ విధంగా బ్యాంకర్లు నానాటికి పారిశ్రామిక పెట్టుబడిదార్లుగా మార్పు చెందుతారు. ఈ బ్యాంకు పెట్టుబడిని, అంటే ద్రవ్య రూపంలో ఉన్న పెట్టుబడిని యిలా పారిశ్రామిక పెట్టుబడిగా మార్పు చెందిన దానిని "ఫైనాన్స్ పెట్టుబడి" అని పిలుస్తారు. ఫైనాన్స్ పెట్టుబడి అంటే బ్యాంకుల కంట్రోలులో ఉంటూ పారిశ్రామిక వేత్తలచే ఉపయోగింపబడు ధనం.

ఉత్పత్తి కేంద్రీకరణ, దాన్నుంచి గుత్త సంస్థల ఆవిర్భావం, పరిశ్రమలతో

బ్యాంకుల సంలీనం లేదా సమ్మేళన - యిదీ ఫైనాన్సు పెట్టుబడి యొక్క ప్రాదుర్భావ చరిత్ర. ఆ భావంలో యిమిడి వున్న అంశం కూడా యిదే.

## 47. స్వేచ్ఛా వ్యాపారదశ, గుత్తవ్యాపారదశ అంటే ఏమిటి ?

పెట్టుబడిదారీ వ్యవస్థ 14, 15వ శతాబ్దాలలో పశ్చిమ యూరప్‌లో పుట్టింది.

స్వేచ్ఛావ్యాపారదశ : తొలి దశలో పెట్టుబడిదారీ వ్యవస్థ "స్వేచ్ఛావ్యాపార దశ"లో ఉండి అభివృద్ధి చెందింది. స్వేచ్ఛా వ్యాపారదశలో పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క విలక్షణ గుణం స్వేచ్ఛాయుత పోటీ (లేక నిర్నిబంధ పోటీ). ఉత్పత్తి సాధనాలు వ్యష్టి స్వంత పెట్టుబడిదారుల ఆస్థిగా వుండినాయని దీని అర్థం. వివిధ శాఖలలోని వ్యాపార సంస్థలు అత్యధికంగా సొంత చేతుల్లో ఉండి, వ్యష్టి సొంత దారులకు చెందినాయి. ఈ దశలో స్వేచ్ఛాయుత పోటీ చెల్లాచెదురుగా జరుగును. ఒకరికీ మరొకరికీ సంబంధం లేని పారిశ్రామిక వేత్తల మధ్య జరిగేవి. వారంతా ఒక అగోచరమైన మార్కెట్ కోసం సరుకులను ఉత్పత్తి చేసేవారు. 1860-70 దశ: ఇది స్వేచ్ఛాయుత పోటీ అభివృద్ధిలో అత్యున్నత దశ; శిఖరాగ్ర దశ.

గుత్త వ్యాపారదశ : కాలక్రమేణా కొందరు పెట్టుబడిదారులు పోటీ పోరాటంలో విజయం పొంది చిన్న పారిశ్రామికుల పెట్టుబడిమీద అజమాయిషీ సంపాదించడం ద్వారా పెద్ద పారిశ్రామికులుగా అయినారు. పెద్ద పెట్టుబడిదార్లు తరుచుగా తమ పెట్టుబడులను కలిపినారు. పెట్టుబడి యొక్క, ఉత్పత్తి యొక్క సాంద్రీకరణ పెరుగుదల పెట్టుబడిదారీ గుత్త సంస్థల పుట్టుకనూ సాధ్యమూ, అనివార్యమూ చేసింది. గుత్త సంస్థ అంటే క్రమబద్ధమైన అధిక లాభాలను, సంపాదించుకో గలిగేటంతగా పెట్టుబడి సాంద్రీకరణా ఉత్పత్తి సాంద్రీకరణా గల పెద్ద పెట్టుబడి దారుల కంపెనీ లేదా సంఘం, లేదా వాళ్ళ మధ్య ఒప్పందం. 19వ శతాబ్దాంతంలో సాంద్రీకరణ ఉన్నత స్థాయిని అందుకున్నప్పుడు గుత్తాధిపత్యం నెలకొల్పే అవకాశం ఏర్పడింది.



## 51. "సామ్రాజ్యవాదం అంటేనే యుద్ధం" అనే లెనిన్ సూత్రీని వివరించుము ?

పెట్టుబడిదారీ దేశాల అసమానాభివృద్ధి వలన అంతర్జాతీయ గుత్త సంస్థల శక్తి సామర్థ్యాలు, వాటి మధ్యగల సంబంధాలు ఎల్లప్పుడు మారుతూ ఉంటాయి. మార్కెట్లను పంచుకొనుటలో వివిధ గ్రూపులకు వాటి బలాన్ని బట్టి పలుకుబడిని బట్టి వాటాలు వస్తాయి. కాని ట్రస్టుల బలాబలాలు ఎల్లప్పుడూ మారుతూ వుంటాయి. ప్రతి ట్రస్టూ తన వాటాను పెంచుకోవాలనీ, బలాన్ని అభివృద్ధి గావించుకోవాలనీ చాటు మాటుగా ఎల్లప్పుడూ ప్రయత్నిస్తూనే వుంటుంది. ఈ బలాబలాల మార్పుతో మార్కెట్ల పునర్విభజనకై పోరాటాలు తీవ్రమవుతాయి. కాబట్టి అంతర్జాతీయ గుత్త సంస్థలు ఏర్పడటమంటే ప్రపంచాన్ని పంచుకొనే పోరాటం ఆగిపోతుందని అర్థంకాదు. పోరాటం యింకా తీవ్రతరమౌతుంది. ప్రపంచాన్ని ఆర్థికంగా పంచుకొనేందుకు జరిగే పోరాటం ప్రపంచాన్ని ప్రాంతాలవారిగా కూడా పంచుకునేందుకు దారితీస్తుంది. పెట్టుబడిదారీ వ్యవస్థ సామ్రాజ్యవాదంగా పరిణామంచెందే కాలంలో వలసల ఆక్రమణ ఎక్కువైంది. 20వ శతాబ్దారంభానికి ప్రాంతాలవారిగా ప్రపంచ విభజన పూర్తయింది. వలసలు తప్ప స్వేచ్ఛగల రాజ్యాలు యిక మిగిలిలేవు. కానీ ఈ విభజన సామ్రాజ్యవాదుల మధ్య సమానంగా జరగలేదు. క్రొత్తగా అభివృద్ధి చెందిన జర్మనీ మొదలైన సామ్రాజ్యవాదులకు యింకా ఎక్కువ వలసలు కావాలంటే, బ్రిటన్ మొదలైన వలసాధిపతుల నుండి గుంజుకోవడం తప్ప మరోమార్గం లేదు. ఇందుకు యుద్ధం తప్ప మరో సాధనం లేదు. కాబట్టి ప్రపంచ పునర్విభజన సామ్రాజ్యవాదులకు అవసర కార్యక్రమంగా తయారయింది. అందుచేత సామ్రాజ్యవాదం ఉన్నంతవరకు యుద్ధ ప్రమాదముంటుందనీ, సారాంశంలో సామ్రాజ్యవాదమంటే యుద్ధమనీ లెనిన్ తెలియజేశారు.

ప్రపంచాన్ని పునర్విభజన చేసుకొనేందుకు, సామ్రాజ్యవాదులు మొదటి, రెండవ ప్రపంచయుద్ధాలను మానవజాతిపై బలవంతంగా రుద్దారు. సామ్రాజ్యవాద దేశాలు ముఖ్యంగా రెండు అగ్రరాజ్యాలైన అమెరికా, రష్యాలు ప్రపంచ మార్కెట్టుపై గుత్తాధిపత్యం సంపాదించుటకై నేడు తీవ్రంగా పోటీపడుతున్నాయి.

వర్గవైరుధ్యాలు, జాతీయ వైరుధ్యాలు, రాజ్యాల మధ్య వైరుధ్యాలు తీవ్రమైనందువల్ల మొదటి ప్రపంచ యుద్ధం జరిగింది. యుద్ధం ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థను బలహీనపరచింది. అందువలన అది ప్రపంచంలోకల్లా పెద్ద దేశాలలో ఒకటైన రష్యాలో 1917 లో సోషలిస్టు విప్లవ విజయాన్ని అరికట్టలేకపోయింది. అప్పటినుండి సామ్రాజ్యవాదం యిక ఎంతమాత్రమూ ప్రపంచపు ఎదురులేని పాలకుడుకాదు. ఇది పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క సాధారణ సంక్షోభానికి ప్రారంభం. ఛిద్రమౌతున్న పెట్టుబడిదారీ వ్యవస్థ, నిరంతరం కొత్త సోషలిస్టు విప్లవాలచేతా, జాతీయ విమోచనోద్యమ విప్లవాలచేతా సంచలింపబడుచున్నట్టిది, పెరుగుతూ కొత్త దేశాలకు వ్యాపిస్తున్న సోషలిస్టు వ్యవస్థచేత యిప్పుడు వ్యతిరేకింపబడింది.

పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క సాధారణ సంక్షోభపు అభివృద్ధికంతటికీ మూడు లక్షణాలు విలక్షణమైనవి:

1) అక్టోబర్ విప్లవ విజయం ఫలితంగా ప్రపంచము రెండు పరస్పర వ్యతిరేకమయిన సామాజిక వ్యవస్థలుగా చీలింది. పెట్టుబడిదారీ వ్యవస్థగానూ, సోషలిస్టు వ్యవస్థగానూ. ఆ తరువాత అంతకంతకూ ఎక్కువ దేశాలు పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి రాలిపోతున్నాయి.

2) సామ్రాజ్యవాదపు వలస వ్యవస్థ యొక్క సంక్షోభమూ, విచ్ఛిత్తీ చివరకు పాత వ్యవస్థ సంపూర్ణంగా బద్దలుకావడం.

3) సామ్రాజ్యవాదపు ఆంతరంగిక, బాహ్య వైరుధ్యాలు తీవ్రంకావడం.

ఈ దశలో ఒక దేశం తరువాత మరొకటి పెట్టుబడిదారీ వ్యవస్థ నుండి తెంచుకొనిపోతుంది. చివరకు ప్రపంచమంతటా సోషలిజం జయిస్తుంది. ప్రపంచ ప్రమాణంలో పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క విచ్ఛిత్తి, విప్లవాత్మక పతనమూ-యిదే ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క సాధారణ సంక్షోభం.



## 48. గుత్త వ్యాపార దశకు దారితీసిన పరిస్థితులు ఏమిటి?

పెట్టుబడిదారీ "స్వేచ్ఛాయుత పోటీ" మూలంగా కొన్ని సంస్థలు దివాలా తీసినాయి. పోటీలో గెలిచిన సంస్థలు పెరిగినాయి. ఉత్పత్తి సంస్థలలో ఉత్పత్తి యంత్రాంగంలోనూ, ఉత్పత్తి సంవిధానాలలోనూ వచ్చిన పురోగమనశీలమైన మార్పుల సంచయనం 19వ శతాబ్దపు ఉత్తరార్ధంలో, ముఖ్యంగా చివర మూడు దశాబ్దాలలో ఉత్పాదక శక్తుల నిర్మాణాన్ని మార్చింది. లోహాలమీద పనిచేసే యంత్రాలు విస్తృత వ్యాప్తిలోకి వచ్చాయి. ప్రబలంగా ఉండిన లఘుపరిశ్రమలను భారీపరిశ్రమలు దాటవేసినాయి.

పరిశ్రమలలోని సాంకేతిక నిర్మాణాత్మక మార్పులకు పెద్ద సంస్థల ఆర్థిక ప్రాముఖ్యాన్ని పెంచే ధోరణి వుండింది. కొత్త యంత్రాలకు మరింత భారీప్రమాణపు ఉత్పత్తి ఉత్పాదక సామర్థ్యాలలో ఎక్కువ సాంద్రీకరణ అవసరమైనాయి. కొత్త పరిశ్రమలు మొట్టమొదటినుండీ ఆధునిక యంత్రాల మీద ఆధారపడిన భారీస్థాయి సంస్థలుగా మాత్రమే బతికే అవకాశం ఉన్నది.

భారీ పరిశ్రమలకు అనుకూలంగా వచ్చిన మార్పు చిన్న పెట్టుబడిని అను కూలంలేని స్థితిలో పెట్టింది. స్థిర పెట్టుబడి విస్తృతి పెరిగేకొద్దీ, చిన్న పెట్టుబడులను పరిశ్రమలలో పెట్టడం కష్టమైంది. ఉత్పత్తి సాంద్రీకరణలో (concentration) పెరుగుదల పెట్టుబడి కేంద్రీకరణను (centralization) తీవ్రపరిచింది. పెట్టుబడి యొక్క ఉత్పత్తి యొక్క సాంద్రీకరణ పెరుగుదల పెట్టుబడిదారీ గుత్తసంస్థల పుట్టుకను సాధ్యమూ, అనివార్యమూ చేసింది. ఈ విధంగా గుత్త సంస్థల నిర్మాణం జరుగుటకు రెండు కారణాలు: 1) పోటీ తగాదాల ద్వారా పెద్ద పెద్ద మొత్తాలు, పెట్టుబడిగా గల పారిశ్రామిక సంస్థలు ఒకదాన్ని ఒకటి ఓడించడం సులభంకాదు. 2) పెద్ద పెద్ద సంస్థలు కొద్దిగా వుండటంచేత తగాదా పడటం చాలా ఖర్చుతో కూడినది.

అందువలన పెద్ద పెద్ద పెట్టుబడిదారులు తమలోతాము ఒక ఒప్పందానికి వచ్చి, సరుకుల ఉత్పత్తి, మార్కెట్లు, ముడిపదార్థాలు, వనరులు తమ మధ్య పంచు

కొని ధరలు నిర్ణయించుకొంటారు. ఇట్టి సంస్థలను గుత్తసంస్థలంటాం. ఈ సంస్థలు ఏ రూపంలో వున్నప్పటికీ అత్యధిక లాభాలు సంపాదించడమే వీటన్నిటి ధ్యేయం. ఎక్కువ వేగంతో భారీఉత్పత్తి జరిగే భారీపరిశ్రమలలో మొట్టమొదటి గుత్తసంస్థలు తలెత్తుతాయి. భారీసంస్థలలో పరిశ్రమలలో ఈ సంస్థల పెత్తనం స్థిరపడగానే, అవి మిగిలిన అన్ని రంగాలలోని పరిశ్రమలకు వ్యాపిస్తాయి.

గుత్తసంస్థల రూపాలు రకరకాలుగా వుంటాయి. మొట్టమొదటి సరుకుల అమ్మకం, ధరలను నిర్ణయించేందుకు వ్యక్తిగత పెట్టుబడివారుల మధ్య తక్కువ కాలపు ఒడంబడికలు జరుగుతాయి. ఈ ఒడంబడికలే రానురాను అనేక సంస్థల మధ్య ఒడంబడికలకు, దీర్ఘకాల ఒడంబడికలకు ప్రాతిపదికగా పనిచేస్తాయి జాయింట్ స్టాక్ కంపెనీలు, సిండికేట్లు, ట్రస్టులు, కార్టెల్స్, కార్పొరేషన్లు మొదలగు అనేక రకముల గుత్తసంస్థలు ఏర్పడ్డాయి.

గుత్తసంస్థల చరిత్రలో ప్రధాన దశలు :

1) 1860-70 దశ : ఇది స్వేచ్ఛాయుత పోటీ అభివృద్ధిలో అత్యున్నతదశ, శిఖరాగ్రదశ. ఈ దశలో గుత్తాధిపత్యం కనబడీ కనబడకుండా బీజరూపంలో కన్పిస్తుంది.

2) 1873 సంక్షోభం తర్వాత దశ : ఇది కార్టెల్స్ దీర్ఘకాల అభివృద్ధిదశ. కాని, అవి అరుదుగా మాత్రమే తలెత్తడం చూస్తాం. వాటికింకా స్థిరత్వం ఏర్పడ లేదు. తాత్కాలిక రూపాలుగానే వుండేవి.

3) 19వ శతాబ్దాంతపు ఉచ్ఛదశ : 1900-03 నాటి సంక్షోభము ఈ దశలో కార్టెల్స్ మొత్తం ఆర్థిక జీవితపు పునాదుల్లో ఒక పునాదిగా రూపొందాయి. పెట్టుబడిదారీ విధానం సామ్రాజ్యవాదంగా రూపాంతరం చెందింది.

పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశయే సామ్రాజ్యవాదం. సామ్రాజ్య వాద దశలో పెట్టుబడిదారీ విధానంలోని వైరుధ్యాలు తగ్గకపోగా, పెరిగి తీవ్ర మవుతాయి.



## 49. సామ్రాజ్యవాదము యొక్క ఐదు లక్షణాలు ఏవి ?

సామ్రాజ్యవాదము యొక్క ఐదు ప్రధాన లక్షణాలను గురించి లెనిన్ ఇలా వివరించారు:

1) ఉత్పత్తి యొక్క పెట్టుబడి యొక్క కేంద్రీకరణ ఎంత ఉన్నతదశ వరకు అభివృద్ధి చెందిందంటే, ఆర్థిక జీవితంలో అది నిర్ణాయక పాత్ర వహించే గుత్త సంస్థలను సృష్టించింది.

2) బ్యాంకుల పెట్టుబడి, పారిశ్రామిక పెట్టుబడి కలసిపోయి, ఫైనాన్స్ పెట్టుబడిగా మారుతుంది. ఈ ఫైనాన్స్ పెట్టుబడి ప్రాతిపదిక మీద ఒక ధన స్వామ్యవర్గం (financial oligarchy) ఉద్భవించింది.

3) వర్తకపు సరుకుల ఎగుమతి స్థానే పెట్టుబడి ఎగుమతి ప్రత్యేక ప్రాధాన్య తను కల్గివుంది.

4) అంతర్జాతీయ గుత్త పెట్టుబడి సంస్థలు ఏర్పడి ప్రపంచాన్ని తమలో తాము విభజించుకున్నాయి.

5) అతి పెద్ద పెట్టుబడిదారీ రాజ్యాల మధ్య యావత్ ప్రపంచ ప్రాంతాల వారిగా విభజింపబడే క్రమం పూర్తయింది.

సామ్రాజ్యవాదం (Imperialisam) పెట్టుబడిదారీ విధానం యొక్క ఒకానొక అభివృద్ధిదశ. ఆ దశలో గుత్తసంస్థల ఆధిపత్యం, ఫైనాన్సు పెట్టుబడి ఆధిపత్యం నెలకొల్పబడింది. పెట్టుబడి ఎగుమతి ప్రత్యేక ప్రాధాన్యతను సంపాదించింది. అంతర్జాతీయ ట్రస్టుల మధ్య ప్రపంచ విభజన ప్రారంభమయింది. అతి పెద్ద పెట్టుబడిదారీ రాజ్యాల మధ్య ప్రపంచ భూభాగాల విభజన పూర్తి అయింది.

## 50. సాధారణ (General) సంక్షోభం అంటే ఏమిటి ?

మొదట గుత్త పెట్టుబడిదారీ వ్యవస్థ యావత్ప్రపంచాన్ని పాలించింది. కానీ దాని పెత్తనం విస్తరించేకొద్దీ దాని అంతర్వైరుధ్యాలు పెరిగినాయి. సామ్రాజ్యవాదపు